



19వ వసంతంలోకి ...

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

బుధవారం 7 జనవరి 2026 పేజీలు 11


# రూ.100కోట్ల ఆస్తికి స్కెచ్

- 53 ఎకరాల భూమి, రూ. 19,49,082 ఖాతాలోకి ట్రాన్స్‌ఫర్
- వీలునామా ఫేక్ అని ఎస్ఎస్ఎల్ నివేదిక వెల్లడి
- గతంలో 8మందిపై కేసు నమోదు
- నాటి ఇద్దరు తహసీల్దార్లపై, ఎస్‌బిఐ మేనేజర్‌పై ఎఫ్ఐఆర్
- దయాది ఫిర్యాదుతో ఆలస్యంగా వెలుగు చూసిన విషయం

2లో




బంధువని చేరదీస్తే ఏకంగా సుమారు రూ.100కోట్ల పైగా ఆస్తిపై కన్నేశాడు. బ్రతికి ఉన్నవాళ్లు అటువైపు చూడని అతను పట్టాదారు మృతి చెందగానే సదరు ఆస్తిని, బ్యాంక్‌లో గల సొమ్మును కైవసం చేసుకునేందుకు పాన్నంగం పన్నాడు. అతను విసిరిన ఎంగిలి మెతుకులకు ఆశపడి ఇద్దరు తహసీల్దార్, ఓ ఎస్‌బిఐ మేనేజర్ ఇందుకు సహకరించారు. దాంతో దాదాపు అతడు విజయవంతం అయ్యాడు. ఐతే దాయాది ఫిర్యాదు, ఆర్‌టీఐ ద్వారా సేకరించిన ఆధారాలతో ఆస్తిపై కన్నేసిన కేటు గాడు అడ్డంగా దొరికిపోయాడు. కాగా గతంలోనే సదరు కేటుగాడిపై, సహకరించిన వ్యక్తులపై కేసులు నమోదయ్యాయి. తాజాగా మరో ఇద్దరు తహసీల్దార్లపై, ఎస్‌బిఐ మేనేజర్‌పై కేసులు నమోదు అయ్యాయి. జరిగిన విషయాన్ని పోలీసులు దాయాలని చూశారు. అయినా విషయం బయటకు పొక్కి 4రోజులు అలస్యంగా ఆధారాలతో సహా వెలుగులోకి వచ్చింది. ఈసంఘటన చేవెళ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని పామెన గ్రామంలో జరిగింది.

చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 6) ః

# 10న మున్సిపల్ ఓటర్ల తుది జాబితా



- జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (జనవరి 6) : ఈ నెల 10న మున్సిపల్ ఓటర్ల తుది జాబితాను వెల్లడించనున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ కె. శ్రీనివాస్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితాపై సమావేశాన్ని

మిగతా 2లో



## మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటాలి



- చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి

వికారాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 06)ః వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపి అభ్యర్థులు పెద్ద ఎత్తున గెలవడం ఖాయమని చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాలలో బీజేపి బలపడ తుందని ప్రతి ఒక్కరు బీజేపి జై కొడుతున్నా రని అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో వికారాబాద్ జిల్లాలో పెద్ద ఎత్తున బీజేపి అభ్యర్థులు గెలిచే అవకాశాలు ఉన్నాయని అన్నారు. దీనికి గాను బీజేపి నాయకులు సమన్వయంతో ముందుకు సాగాలని అన్నారు. జిల్లా

మిగతా 2లో

## ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలి

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 06)ః మున్సిపల్ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేలా అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. షెడ్యూల్ వెలువడిన వెంటనే ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఒక్కో వార్డు వారీగా ఓటరు జాబితాను పక్కాగా రూపొందిం చాలని అన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన విధంగా ముసాయిదా జాబితాను ప్రదర్శించాలని, అభ్యంతరాలను స్వీకరించి సకాలంలో వాటిని పరిష్కరించాలని, జనవరి



10వ తేదీన తుది ఓటరు జాబితా వెలువరించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి, సదుపాయాలను పరిశీలించాలని అన్నారు. అవసరమైన చోట కనీస సౌకర్యాలు కల్పించేందుకు తక్షణ

మిగతా 2లో

# రూ.100కోట్ల ఆస్తికి స్కెచ్

**చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 6) :** బంధువని చేరదీస్తే ఏకంగా సుమారు రూ.100కోట్ల పైగా ఆస్తిపై కన్నేశాడు. బ్రతికి ఉన్నవాళ్లు అటువైపు చూడని అతను పట్టాదారు మృతి చెందగానే సదరు ఆస్తిని, బ్యాంక్‌లో గల సొమ్మును కైవసం చేసుకునేందుకు పాన్నంగం పన్నాడు. అతను విసిరిన ఎంగిలి మెతుకులకు ఆశపడి ఇద్దరు తహసీల్దార్, ఓ ఎస్‌బిఐ మేనేజర్ ఇందుకు సహకరించారు. దాంతో దాదాపు అతడు విజయవంతం అయ్యాడు. ఐతే దాయాది ఫిర్యాదు, ఆర్‌టీఐ ద్వారా సేకరించిన ఆధారాలతో ఆస్తిపై కన్నేసిన కేటుగాడు అడ్డంగా దోరికిపోయాడు. కాగా గతంలోనే సదరు కేటుగాడిపై, సహకరించిన వ్యక్తులపై కేసులు నమోదయ్యాయి. తాజాగా మరో ఇద్దరు తహసీల్దార్లపై, ఎస్‌బిఐ మేనేజర్‌పై కేసులు నమోదు అయ్యాయి. జరిగిన విషయాన్ని పోలీసులు దాయాలని చూశారు. అయినా విషయం బయటకు పొక్కి 4రోజులు అలస్యంగా ఆధారాలతో సహా వెలుగులోకి వచ్చింది. ఈసంఘటన చేవెళ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని పామెన గ్రామంలో జరిగింది.

**పూర్తి వివరాల్లోకి వెళ్తే....**

చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామెన గ్రామానికి చెందిన పట్లోళ్ల అలియాస్ ముత్తెంగారి ప్రతాప్‌రెడ్డి(80)కి గ్రామంలో వివిధ ప్రాంతాలలో సుమారు 125ఎకరాలకు పైగా వ్యవసాయ భూములు కలవు. ప్రతాప్‌రెడ్డి 2018 అక్టోబర్ 9న అనారోగ్యంతో మృతి చెందారు. అంతకు కొన్ని సంవత్సరాల ముందే భార్య అనసూయ మృతి చెందింది. ఈ దంపతులకు సంతానం కలుగలేదు. మహబూబ్‌నగర్ జిల్లా నందారం (ప్రస్తుత నివాసం హైదరాబాద్) గ్రామానికి చెందిన సమీప బంధువు గుమ్మల జగన్మోహన్‌రెడ్డి అలియాస్ మోహన్‌రెడ్డి-సురేఖ దంపతులు ప్రతాప్‌రెడ్డి ఆస్తులపై కన్నేశారు. ప్రతాప్‌రెడ్డి తనను దత్తత తీసుకున్నారని, అతను చనిపోక ముందు 2017 డిసెంబర్ 3వ తేదిన వీలునామ రాసిన్నట్లు ఓ ఫేక్ వీలునామ సృష్టించారు. దీని ద్వారా చేవెళ్ల తహసీల్దార్ కార్యాలయంలో ప్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ తీసుకుని, ప్రతాప్‌రెడ్డికి చెందిన వ్యవసాయ భూములు సుమారు 52ఎకరాల 39గుంటలు, చేవెళ్ల ఎస్‌బిఐలో గల రూ.19,49,082తన ఖాతాలోకి జగన్మోహన్‌రెడ్డి మళ్లించుకున్నారు. నల్లధనంకు ఆశపడ్డ నాటి తహసీల్దార్లు పురుషోత్తం, ఆశోక్‌కుమార్, నాటి ఎస్‌బీఐ మేనేజర్ సహకరించారు.

**బండారం బయట పడిదింలా**

మృతి చెందిన ప్రతాప్‌రెడ్డి సమీప దాయాది పట్లోళ్ల రామేశ్వర్‌రెడ్డి ఫిర్యాదుతో అసలు బండారమంతా పడింది. మొదట పోలీసులకు ఫిర్యాదు చేస్తే, ఇది సివిల్ పంచాయతీ అని కోర్టులో తెల్చుకోవాలని నాడు ఉచిత సలహా ఇచ్చారు. జగన్మోహన్‌రెడ్డిని ప్రతాప్‌రెడ్డి దత్తత తీసుకోలేదు. సదరు వీలునామ ఫేక్ అని, దయాది రామేశ్వర్‌రెడ్డి, అతని సోదరులు కోర్టులో కేసు వేయగా, కోర్టు ఆదేవాలతో 2023, సెప్టెంబర్ 7న కేసు నమోదైంది. కాగా ప్రతాప్‌రెడ్డి బ్రతికి ఉండగానే గుమ్మల జగన్మోహన్‌రెడ్డి-సురేఖ, అతని సోదరులపై సివిల్ కేసు వేయగా, ఓఎస్ నెం.72-2017లో కేసు నమోదైంది. ప్రతాప్‌రెడ్డి బ్రతికి ఉండగా కోర్టు కేసులో చేసిన సంతకాలు, బ్యాంక్ ఓపెనింగ్, డిపాజిట్, పింఛన్ తీసుకున్న సందర్భంగా చేసిన సంతకాలు సేకరించారు. వీలునామాను, సేకరించిన సంతకాలను ఎఫ్‌ఎస్‌ఎల్‌కు పంపించగా వీలునామాలో సంతకాలు పోర్జరైన్నట్లు ఎఫ్‌ఎస్‌ఎల్ నివేధిక ఇచ్చింది. ఈ ఘటనపై చేవెళ్ల పోలీస్‌స్టేషన్‌లో క్రైం నెం.323/2023లో గుమ్మల జగన్మోహన్‌రెడ్డి -సురేఖ, అతని సోదరులైన ఇందిరాదేవి, పట్లోళ్ల రామకృష్ణారెడ్డి, గుమ్మల ప్రసన్న, గుమ్మల అనంత్‌రెడ్డి, గుమ్మల సత్యనారాయణరెడ్డి, మధుసూదన్‌రెడ్డిలపై కేసు నమోదైంది.

**ఇద్దరు తహసీల్దార్‌లపై, ఎస్‌బిఐ మేనేజర్‌పై ఎఫ్ఐఆర్...**

ప్రతాప్‌రెడ్డికి చెందిన వ్యవసాయ భూములు, బ్యాంక్‌లో సొమ్మును జగన్మోహన్‌రెడ్డి (దత్త పుత్రుడిగా చలామణినైన) ఖాతాలోకి మళ్లించడంతో కీలక భూమిక పోషించిన నాటి చేవెళ్ల తహసీల్దార్లపై, ఎస్‌బిఐ మేనేజర్‌పై చేవెళ్ల పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదయ్యాయి. చేవెళ్ల నాడు పనిచేసిన ఓ తహసీల్దార్ గుడ్డిగా 492/2019 ప్రతాప్‌రెడ్డికి జగన్మోహన్‌రెడ్డి దత్త పుత్రుడిగా ప్యామిలీ మెంబర్ దృవపత్రం ఇచ్చారు. అదేవిధంగా మహబూబ్‌నగర్ జిల్లా బాలనగర్ మండలం కార్యాలయం నుంచి జగన్మోహన్‌రెడ్డి తండ్రి గుమ్మల హన్మంత్‌రెడ్డిగా మరో కుటుంబ దృవపత్రం పొందారు. ఈ రెండు దృవపత్రాలతో ప్రతాప్‌రెడ్డి, హన్మంత్‌రెడ్డికి చెందిన వ్యవసాయ భూములను, ప్రతాప్‌రెడ్డి బ్యాంక్ ఖాతాలోని రూ.19,49,082లను జగన్మోహన్‌రెడ్డి తన ఖాతాలోకి మళ్లించుకున్నారు. ఒకే వ్యక్తికి (జగన్మోహన్‌రెడ్డి) రెండు వేర్వేరు ప్యామిలి మెంబర్ దృవ పత్రాలతో సుమారు 52ఎకరాల 39గుంటల భూమిని అమలు చేసినందుకు ఇద్దరు తహసీల్దార్లపై, గుడ్డిగా బ్యాంక్ ఖాతాలోని సొమ్మును బదలాయించినందుకు బ్యాంక్ మేనేజర్‌పై, జగన్మోహన్‌రెడ్డి -సురేఖ దంపతులపై ఈనెల2వ తేదిన ఎఫ్ఐఆర్ నెం.3/2026 సెక్షన్లు 167,420, 120బి, రెడ్‌విత్34 ఐపీసీ కింద కేసులు నమోదయ్యాయి. కాగా ఇద్దరు తహసీల్దార్లను, నాటి ఎస్‌బిఐ మేనేజర్‌ను ఎప్పుడు అరెస్టు చేస్తారని సీఐ ఉపేందర్‌ను ప్రశ్నించగా కేసులు నమోదైన మాట వాస్తవం, విచారణలో అభియోగాలు రుజువైతే ఉన్నతాధికారుల అనుమతితో సదరు తహసీల్దార్లను, మేనేజర్‌ను అరెస్టు చేస్తామని ఆయన తెలిపారు.

# అక్రమ మట్టి రవాణాపై గ్రామస్తుల ఫిర్యాదు

- **తహసిల్దార్‌కు వినతిపత్రరౌ కఠిన చర్యల హామీ**
- **ఇసుక, ఎర్రమట్టి అక్రమ రవాణాపై కేసులు నమోదు**
- **ట్రాక్టర్, టిప్పర్ స్వాధీనం షాబాద్ పోలీసుల చర్య**



**షాబాద్ మేజర్ న్యూస్ ( జనవరి 06):** షాబాద్ మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో అర్ధరాత్రి వేళ అక్రమంగా ఇసుక, ఎర్రమట్టి దందా కొనసాగుతుందని ఆరోపిస్తూ గ్రామస్తులు మంగళవారం షాబాద్ తహసిల్దార్ ఎండి. అన్వర్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రభుత్వ భూముల్లో మట్టి తవ్వకాలు జరుపుతూ, ఇసుకను కూడా అక్రమంగా తరలిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఎండి. అన్వర్ స్పందిస్తూ, అక్రమంగా ఎర్రమట్టి, ఇసుక రవాణా చేస్తున్న వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. గతంలో కూడా ఇదే తరహా అక్రమ రవాణా జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోలేదని గ్రామస్తులు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, అక్రమ రవాణాపై షాబాద్ పోలీసులు చర్యలు చేపట్టారు. అక్రమంగా ఇసుక, ఎర్రమట్టి తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేసినట్లు షాబాద్ సీఐ కాంతారెడ్డి తెలిపారు. ఏపీ 28 డీటీ 8204 నెంబర్ గల ట్రాక్టర్‌లో ఇసుకను, టీఎస్ 12 యుఎ 3699 నెంబర్ గల టిప్పర్‌లో ఎర్రమట్టిని తరలిస్తున్న వాహనాలను స్వాధీనం చేసుకుని స్టేషన్‌కు తరలించినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో షాబాద్ మండలం బీసీ సేన యువజన అధ్యక్షుడు బండి అజయ్ కుమార్, బండి దయాకర్, కావలి మాణిక్యం, చెవిటి రవి, అల్లవాడ భరత్, బండి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## 10న మున్సిపల్ ఓటర్ల తుది జాబితా

*మొదటిపేజీ తరువాయి...*

నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఇప్పటికే ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేయడం జరిగిందన్నారు. ముసాయిదా జాబితా, పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని చెప్పారు. వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి, అవసరమైన మార్పులు, చేర్పులు చేసిన తర్వాత జనవరి 10న తుది జాబితా వెలువరిస్తామన్నారు. మున్సిపల్ స్థాయిలో నిర్వహించిన రాజకీయ పార్టీల ప్రతినిధిల సమావేశంలో అభ్యంతరాలు ఉంటే తెలపాలన్నారు. తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా ఓటరు జాబితా తయారీలో బీఎల్‌వోలు, బీఎల్ఏలు సమన్వయంతో పనిచేసి జాబితాను తయారు చేయాలని, వివాహాలుచేసుకుని వెళ్లిన వారి పేర్లు, ఇళ్లు మారిన వారి పేర్లు, చనిపోయిన ఓటర్ల పేర్లను తొలగించాలని తెలిపారు. ఓటరు జాబితాలో తప్పులు దొర్లకుండా పరిశీలించి ఫైనల్ ఓటరు జాబితాను తయారు చేయాలని రాజకీయ పార్టీల ప్రతినిధులు అదనపు కలెక్టర్‌ను కోరగా అందుకు ఆయన స్పందించారు. ఓరు జాబితాలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ఫైనల్ జాబితా తయారు చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో కృష్ణారెడ్డి, మెప్మా పీడీ వెంకట సత్యనారాయణ,బీఆర్ఎస్, బీజేపీ, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలి

*మొదటిపేజీ తరువాయి...*

చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాగునీరు, టాయిలెట్స్, ఫర్నీచర్, విద్యుత్, లైటింగ్, ర్యాంపు వంటి వసతులు ఉండేలా చూసుకోవాలని అన్నారు.ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటించాలని, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన సిబ్బందిని గుర్తించి, శిక్షణ తరగతుల నిర్వహణకు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా అప్రమత్తతతో ఎన్నికల విధులను నిర్వర్తించాలని అన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వివిధ శాఖల జిల్లా అధికారులను నోడల్ ఆఫీసర్లుగా నియమించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ సుధీర్,ట్రైనీ కలెక్టర్ హర్స్ చౌదరి, మున్సిపల్ కమిషనర్లు జాకీర్ హుస్సేన్, బలరాం నాయక్, వెంకటయ్య, యాదగిరి, వివిధ పార్టీల రాజకీయ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటాలి

*మొదటిపేజీ తరువాయి...*

రెండు మున్సిపల్ చైర్‌పర్స్ సీట్‌లను బీజేపి కైవాసం చేసుకుంటుందని పేర్కొన్నారు. ప్రస్తుతం గ్రామాలలో బీజేపీ బలపడుతుందని అన్నారు. కాంగ్రేస్ పార్టీ ఈ 10 తేదీ నుంచి ధర్నాలు,రాస్తా రోకోలు చేస్తుందని అంటున్నారు అది ఎందుకు చేస్తారో వారికే అర్థం కావడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఇంచార్జ్ సుధాకర్ రావు,బీజేపీ సీనియర్ నాయకులు ప్రహ్లాద్ రావు,రత్నంబిజెపి నియోజకవర్గ కో ఆర్డినేటర్ వడ్ల నందు తదితరులు ఉన్నారు.

## 'ఉత్తమ సేవా పతకాలు' పొందిన పోలీస్ అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



. SHRAVAN KUMAR, ASI OF POLICE DSB VIKARABAD



P.SANJEEVAIAH, ARSI-1292, DAR HQRS, VIKARABAD



G.PRAKASH, ARSI-228 HORS, VIKARABA



K.MOHAN RAJ, ARSI DAR HORS, VIKARABAD



S.VITTALAIAH, ARHC-3373, DAR HQRS, VIKARABAD

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 06):** శాంతిభద్రతల పరిరక్షణలో మరియు విధి నిర్వహణలో అసాధారణ ప్రతిభ కనబరిచిన వికారాబాద్ జిల్లాకు చెందిన ఐదుగురు పోలీస్ అధికారులను ప్రభుత్వం 'ఉత్తమ సేవా పతకాల' తో గౌరవించింది. నూతన సంవత్సర పురస్కారాలలో భాగంగా ప్రకటించిన ఈ పతకాలను అందుకున్న అధికారులను జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపిఎస్ గారు ప్రత్యేకంగా అభినందించారు. పతకాలు సాధించిన వారు: 1.ఎ. శ్రావణ కుమార్ (డీఎస్బీ, ఏఎస్సై), 2.కె. మోహన్ రాజ్ (ఏఆర్ఎస్సై), 3.జి. ప్రకాశ్ (ఏఆర్ఎస్సై), 4.పి. సంజీవయ్య (ఏఆర్ఎస్సై), 5.ఎస్. విఠలయ్య (హెడ్ కానిస్టేబుల్), ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీసు అధికారులు తమ విధి నిర్వహణలో చూపే అంకితభావానికి ఈ పతకాలు గుర్తింపు. ఇది మిగిలిన సిబ్బందికి కూడా స్ఫూర్తినిస్తుంది. భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో ప్రజలకు సేవలందించాలన్నారు.

# జిల్లా స్థాయి సైన్స్‌ఫేర్‌లో శ్రీ నేతాజీ విద్యాభవన్ విద్యార్థుల ప్రతిభ

▶▶ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు భవాని, ముకుంద్ దాగా

▶▶ జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు అందుకున్న విద్యార్థులు







కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 6): కొడంగల్ పట్టణంలోని శ్రీ నేతాజీ విద్యాభవన్ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి సైన్స్‌ఫేర్‌లో ప్రతిభ కనబర్చారు. వికారాబాద్ జిల్లా పరిగిలో జరిగిన జిల్లా స్థాయి సైన్స్‌ఫేర్‌లో జిల్లా వ్యాప్తంగా దాదాపు 900 మంది విద్యార్థులు వివిధ పాఠశాలల నుంచి పాల్గొన్నారు. అందులో కొడంగల్ శ్రీ నేతాజీ విద్యాభవన్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల కరస్పాండెంట్ అభిలాష్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని భవాని గ్రీన్ ఎనర్జీ–స్వయం నిలకడైన నగరం (సెల్ఫ్ సస్టేనింగ్ సిటీ) అనే అంశంపై రూపొందించిన ప్రాజెక్టుతో ప్రథమ బహుమతి సాధించింది. పునరుత్పాదక శక్తి వనరుల వినియోగం, పర్యావరణ పరిరక్షణ, భవిష్యత్ నగరాల అభివృద్ధి లాంటి అంశాలను స్పష్టంగా వివరించి న్యాయ నిర్ణేతల ప్రశంసలు అందుకుంది. అదే విధంగా 8వ తరగతి విద్యార్థి ముకుంద్ దాగా వేస్ట్ మేనేజ్‌మెంట్–ట్రిపుల్ ట్రీట్ వేస్ట్ మేనేజ్‌మెంట్ అనే ప్రాజెక్టు ద్వారా చెత్త నిర్వాహణలో వినూత్న ఆలోచనలు, పునర్వియోగం, శుభ్రమైన పరిసరాల అవసరాన్ని వివరించి ప్రథమ బహుమతి సాధించాడు. విజేతలకు జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, పరిగి ఎమ్మెల్యే టీ.రామ్మోహన్‌రెడ్డి బహుమతులు అందించి అభినందించారు. జిల్లా స్థాయి సైన్స్‌ఫేర్‌లో మొత్తం 900 మంది విద్యార్థులు పాల్గొనగా అందులో పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ప్రథమ బహుమతులు అందుకోవడం ఉపాధ్యాయుల అంకితభావం, పాఠశాల యజమాన్య ప్రోత్సాహనికి నిదర్శనమని కరస్పాండెంట్ అభిలాష్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు బుధవారం కామారెడ్డిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర స్థాయి సైన్స్‌ఫేర్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల యజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామిని దర్శించుకున్న ట్రైసా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ కుమార్, కార్యదర్శి బోయిని కృష్ణయ్య

★ అయ్యప్ప స్వామిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్న తహసీల్దార్లు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 06):41 రోజుల పాటు నిష్ఠ నియమాలతో దీక్షను పూర్తి చేసుకున్న సందర్భంగా ట్రైసా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ కుమార్ (మొయినాబాద్ తహసిల్దార్), కార్యదర్శి బోయిని కృష్ణయ్య(చేవెళ్ల తహసిల్దార్) శబరిమల పుణ్యక్షేత్రంలో అయ్యప్ప స్వామి సన్నిదానానికి చేరుకొని విఐపి ప్రోటోకాల్ దర్శనం చేసుకొని పుష్పాభిషేకంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రజలు అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ఎల్లప్పుడూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అయ్యప్ప స్వామి దర్శన భాగ్యం తమకు లభించడం ఎంతో ఆనందదాయకంగా ఉందని వారు పేర్కొన్నారు. అయ్యప్ప స్వామి కృపా కటాక్షాలు తమ కుటుంబ సభ్యులతోపాటు ప్రజలందరిపై ఉండాలని వారు ఆకాంక్షించారు. వారి వెంట అక్షర మేధ ఎండీ గురుస్వామి సాక్షి శ్రీనివాస్, ఆర్గానో కంపెనీ జీఎం





వెంకటేష్, ఫణీందర్ రెడ్డి, వికారాబాద్ డిపో ఆర్టీసీ కంట్రోలర్ సుదర్శన్, గురుస్వామి శ్రీనివాస్ అడ్వకేట్, రాజేందర్ ప్రసాద్, చంద్రశేఖర్, అభినవ్ చారి తదితరులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎస్.శ్రీనివాస్, పంబా పోలీస్ కంట్రోల్ రూమ్ సబ్ ఇన్స్పెక్టర్ అతుల్, శబరిమల పోలీస్ సిబ్బంది అభిజిత్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 6): కొడంగల్ మండలంలోని మోత్కుల బండ తండాకు చెందిన చౌహాన్ మోతిలాల్ నాయక్‌కు రూ.51వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు తార్యానాయక్, టేకుల్‌కోడ్ సర్పంచ్ రాజు మంగళవారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారికి ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ సహాయంతో ఆదుకుంటుందన్నారు. ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భీంషనాయక్, బిక్కునాయక్, సంతోష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలానికి పాదయాత్రగా తరలిన శివ స్వాములు



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 06)॰ దోమ మండల పరిధిలోని గూడూరు నుంచి శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి దేవాలయం వరకు శివ శ్రీ శివానంద గురు స్వామి ఆధ్వర్యంలో చేపట్టిన మహా పాదయాత్ర చేస్తున్న బృందానికి మంగళవారం కుల్కచర్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, మల్లిఖార్జున సేవ సమితి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం అయ్యప్ప స్వామి దేవాలయంలోని శివ లింగానికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, రైస్ మిల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి ఆనందం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ రెడ్డి, శివ గురు స్వాములు ఇప్పాయిపల్లి శంకర్, మల్లిఖార్జున సేవ సమితి మోత్కూరు చెన్నయ్య, ఐలగారి కృష్ణయ్య, పర్సపురం కృష్ణయ్య, చాపల పెంటయ్య, మందిపాల్ పుల్లప్ప, బండని గోపాల్, శావకు ముకుంద, శివ స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## కుల్కచర్ల పోలీసు స్టేషన్‌లో సెల్ ఫోన్లు బాధితులకు అప్పగింత

★ పరిగి సిఐ శ్రీనివాసరెడ్డి, కుల్కచర్ల ఎస్ఐ రమేష్ కుమార్




కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 06)॰ ఇద్దరు వ్యక్తులు పోగొట్టుకున్న సెల్ ఫోన్లను కుల్కచర్ల పోలీసు స్టేషన్ అధికారులు సిఈఆర్ఐ పోర్టల్ సహాయంతో ద్వారా కనుగొని బాధితులకి సెల్ ఫోన్లను అప్పగించారు. ఎస్ఐ రమేష్ కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం కుల్కచర్ల మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన యువకుల ఫోన్ లను కుల్కచర్ల లో కొన్ని రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. బాధితులు కుల్కచర్ల పోలీసుల సహాయంతో సిఈఆర్ఐ పోర్టల్ ద్వారా వెబ్ సైట్ లో పూర్తి వివరాలు తెలియజేయగా పోలీసులు సెల్ ఫోన్లను కనుగొని మంగళవారం కుల్కచర్ల పోలీసు స్టేషన్ కార్యాలయంలో సిఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ రమేష్ కుమార్ చేతుల మీదుగా బాధితులకు తిరిగి సెల్ ఫోన్ లను అప్పగించారు. ఈ కార్యక్రమంలో పోలీసు స్టేషన్ సిబ్బంది అంజయ్య యాదవ్,ఆంజనేయులు, రఘు తదితరులు పాల్గొన్నారు.

### గ్రామ పంచాయతీ రికార్డులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలి : డిపిఓ జయసుధ





ధారూర్, మేజర్ న్యూస్ (జనవరి 06)॰ మండల పరిధిలోని అల్లిపూర్ స్టేషన్ ధారూర్ గ్రామ పంచాయతీలను డిపిఓ జయసుధ మంగళ వారం సందర్శించారు. గ్రామపంచాయతీలలో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు పంచాయతీ కార్యదర్శుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీరితోపాటు ఎంపీడీవో నర్సింలు,ఎంపీఓ షపివుల్లా ఖాన్, స్టేషన్ ధారూర్ సర్పంచ్ సోమ్లా నాయక్,పంచాయతీ కార్యదర్శులు సునీత,రేఖ, కల్పన,కిషన్ నాయక్ అంజన్ నాయక్,శివ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

### తహసిల్దార్ చంద్రశేఖర్ ను కలిసిన మాజీ ఎంపీపీ బండారి శ్రీనివాస్ గౌడ్



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్ (జనవరి 06)॰ ఘట్‌కేసర్ తహసిల్దార్ చంద్రశేఖర్ ను మాజీ ఎంపీపీ బండారి శ్రీనివాస్ గౌడ్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలి శారు. తాసిల్దార్ కార్యాలయంలోని ఆయన చాంబర్ కు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి తో కలిసి వెళ్లి చంద్రశేఖర్ ను సన్మానించారు. ఘట్‌కేసర్ రెడ్డి సంఘం అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ చందుపట్ల వెంకటరెడ్డి, బండారి అంజనేయులు గౌడ్, మాజీ ఎంపీటీసీ చిలుగురి గోపాల్ రెడ్డి, అనుభయ్, పల్లె విజయ్ గౌడ్, మందాడి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్ ఏ ఖలీల్, బిజిలి సదానందం, ఎండి నజీర్, షకీల్, సద్దాం, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా సభ్యుడు ఎండి. సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అందెశ్రీ స్మృతి వనం ఏర్పాటుకు పరిశీలన



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్ (జనవరి 06)॰ ఘట్‌కేసర్‌లో ప్రముఖ ప్రజాకవి అందెశ్రీ అంత్యక్రియలు జరిగిన స్థలంలో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్మించనున్న స్మృతి వనం ఏర్పాటుకు సంబంధించిన అధికారులు రాష్ట్ర భాషా?సంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నర్సింహ్మా రెడ్డి, నేతృత్వంలో ఉన్నత స్థాయి అధికారులు ఈ స్థలాన్ని పరిశీలించారు. ఆర్ అండ్ బీ చీఫ్ ఇంజినీర్ రాజేశ్వర్ రెడ్డి, సూపరింటెండింగ్ ఇంజినీర్ రవిశంకర్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీనివాస్ మూర్తి, ప్రముఖ ఆర్కిటెక్ట్ ఉషా రెడ్డి, ఘట్‌కేసర్ తహసీల్దార్ చంద్రశేఖర్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్‌జాల్ వేదాద్రి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు మంత్రికి ఆహ్వానము

తలకొండపల్లి మేజర్‌న్యూస్ (జనవరి 06) : మండల పరిదిలోని వెల్‌జాల్ గ్రామ సమీపంలోని దేవుని గుట్టపై స్వయభూగా వెలసిన శ్రీ వేదాద్రి లక్ష్మీనరసింహ్మ స్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 9, 10, 11వ తారీకులలో అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. స్వామి వారి బ్రహ్మోత్సవ కార్యక్రమాలకు రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును బ్రహ్మోత్సవాలకు రావలసిందిగా ఆలయ ధర్మకర్త శ్రీనివాస్‌మూర్తి మంగళవారం గ్రామ నాయకులు, ఆలయ కమటి సభ్యులతో కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి డైరక్టర్ చర్ల వెంకట్‌రెడ్డి, అంజయ్యగౌడ్, అశోక్‌బాబు, నర్సింహ్మ, అజీజ్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆగని మట్టి మాఫియా అధికారులు మౌనవ్రతం!

- షాబాద్‌లో నిబంధనలకు తూట్లు: పగలురాత్రి అక్రమ మట్టి రవాణా
- రుద్రారం గ్రామంలో మట్టి దోపిడీ ధ్వంసమవుతున్న రహదారులు
- అక్రమ రవాణాపై చర్యలు ఎక్కడ? ప్రశ్నిస్తున్న ప్రజలు
- భారీ లోడుతో టిప్పర్ల రాకపోకలు దుమ్ము, ధూళితో ఆరోగ్య సమస్యలు



షాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 06)రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలోని రుద్రారం గ్రామ పరిసరాల్లో మట్టి అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతోంది. నిబంధనలకు విరుద్ధంగా కొందరు మట్టి మాఫియాగా ఏర్పడి, ఎలాంటి అనుమతులు లేకుండానే భారీగా మట్టిని తరలిస్తున్నా సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామ పొలాలు, శివారు ప్రాంతాల్లో భారీ యంత్రాలు జేసీబీలు ఉపయోగించి మట్టిని తవ్వుతూ టిప్పర్ల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. పగలురాత్రి తేడా లేకుండా జరుగుతున్న ఈ అక్రమ రవాణా వల్ల గ్రామంలోని అంతర్గత రహదారులతో పాటు ప్రధాన రహదారులు కూడా పూర్తిగా ధ్వంసమవుతున్నాయి. భారీ లోడుతో వెళ్తున్న టిప్పర్ల కారణంగా రహదారులు గుంతలమయమై, వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఏర్పడింది. అంతేకాకుండా నిరంతర టిప్పర్ల రాకపోకలతో గ్రామమంతా దుమ్ము, ధూళి వ్యాపించి శ్వాసకోశ సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం






చేస్తున్నారు. ఇంత బహిరంగంగా అక్రమ మట్టి రవాణా జరుగుతున్నప్పటికీ రెవెన్యూ, మైనింగ్, పోలీస్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే అక్రమ రవాణాపై చర్యలు తీసుకుని, బాధ్యులపై కఠిన చర్యలు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు

## న్యాయవాదులు సమసమాజ నిర్మాణానికి కృషి చేయాలి : మాజీ జిల్లా జడ్జీ శ్రీ జీ. అనిల్‌కుమార్



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 6) ః న్యాయవాధులు సమసమాజ నిర్మాణానికి కృషి చేయాలని మాజీ జిల్లా జడ్జీ శ్రీ జీ అనిల్‌కుమార్ అన్నారు. చేవెళ్ల జిల్లా కోర్టు ప్రాంగణంలో ది సైన్స్, క్రాఫ్ట్ అండ్ ఆర్ట్ ఆఫ్ ట్రయల్ కోర్ట్ అడ్వకసీ పుస్తకాన్ని మంగళవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంతం నుంచి తెలుగు మీడియం మాధ్యమం ద్వారా వచ్చిన యువ న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను ఉద్దేశించి న్యాయవాద వృత్తిలో రాణించడానికి కావల్సిన నైపుణ్యాలు, మెలకువలను వివరించారు. మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో వివిధ రకాలైన చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. కక్షిదారులకు సత్వర న్యాయం అందించేందుకు కృషి చేయాలన్నారు. అదేవిధంగా రాబోయే బార్ కౌన్సిల్ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి సపోర్ట్ చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మహేష్‌గౌడ్, వైస్ ప్రెసిడెంట్ క్రిష్ణగౌడ్, జాయింట్ సెక్రటరీ యాదగిరిగౌడ్, స్పోర్ట్స్ సెక్రటరీ ప్రభాకర్‌రెడ్డి, లైబ్రేరియన్ మల్లేశ్‌యాదవ్, ఎగ్జిక్యూటివ్ బాడి మెంబర్స్ ప్రకాశం, రవీందర్, సీనియర్ న్యాయవాధులు మధుసూదన్‌రెడ్డి, సంగప్ప, ఉపేందర్‌రెడ్డి, యాదిరెడ్డి, నాగిరెడ్డి, జితేందర్‌రెడ్డి, మల్లేశ్‌యాదవ్, చంద్రశేఖర్, విఠల్, గోపాల్, శశిశేఖర్, వెంకటేశం, సురేష్, రోజారెడ్డి, రవీందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఆశోక్, శ్రీనివాస్, నారాయణ, జయరత్నం తదితరులు ఉన్నారు.

## నేడు మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 06) మున్సిపాలిటీలో నేడు బుధవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పలు అభివృద్ధి పనులకు భూమి పూజలు చేయనున్నట్లు మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉదయం 11 గంటలకు ఆమనగల్లు పట్టణంలో టి యు ఎఫ్ ఐ డి సి నిధులు 2 కోట్ల రూపాయలతో కస్తూరిబా పాఠశాల సమీపంలో నిర్మించనున్న నూతన మున్సిపల్ కార్యాలయ భవనానికి, 2.10 కోట్ల తో అన్ని వార్డులలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణం పనులకు, చాంద్రాయన్ పల్లి గ్రామంలో, పట్టణంలోని విద్యానగర్ కాలనీ చర్చి, 9 వ వార్డులో శంకుస్థాపన చేస్తారని వివరించారు. అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో నాయకులు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఘనంగా మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ జన్మదిన వేడుకలు.... ఆమనగల్లు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు జన్మదిన వేడుకలను ఆమనగల్లు పట్టణంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. అంతకుముందు ఆయన ఎంపీడీవో కార్యాలయం ఆవరణలోని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శుభం ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన జన్మదిన వేడుకలలో ఆయనకు నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు, అభిమానులు పూలమాలవేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కేక్ ను కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం మున్సిపాలిటీలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కేశవులు మాట్లాడుతూ ఎంపీ ఎమ్మెల్యే సహకారంతో మునిసిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు. త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో అభివృద్ధిని కాంక్షించే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నాయకులు యాట నరసింహ, మధుసూదన్ రెడ్డి, మానయ్య, కాలె మల్లయ్య, ఖాదర్, మైసయ్య, రమేష్, ఖాదర్, రాము, అంజద్, ఫరీద్, ప్రసాద్, రవి, రామకృష్ణ, రమేష్, శ్రీను నాయక్, శ్రీశైలం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ గ్రౌండ్ జిమ్ పనులు పూర్తి చేయాలి..



మణికొండ , మేజర్ న్యూస్ (జనవరి 06)ః క్రికెట్ గ్రౌండ్ జిమ్ పనులు పూర్తి చేయాలని నవజ్యోతి యోజన సంఘం సభ్యులు అన్నారు. మణికొండలోని క్రికెట్ గ్రౌండ్ అభివృద్ది పనుల్లో భాగంగా ఓపెన్ జిమ్ పనులను ప్రారంభించి నెల గడుస్తున్నా కూడా ఇప్పటికి పూర్తి కావడం లేదని పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తేవాలని జిహెచ్ఎమ్‌సి అధికారులను నవజ్యోతి యోజన సంఘం సభ్యులు కొరారు. ఈ కార్యక్రమంలో నవజ్యోతి యోజన సంఘం చైర్మన్ బి. సాయిరెడ్డి, సభ్యులు బి. రవికాంత్‌రెడ్డి, కిరణ్ కుమార్, యాలల నరేష్, మధుసూధన్‌రెడ్డి, డి. కుమార్, బి. అరవింద్, హరికృష్ణరెడ్డి, సునీల్‌రెడ్డి, సుభాన్‌రెడ్డి, శరత్, గణేష్, చందు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తూ రెండు గడ్డి వాములు దగ్ధం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 06) మండల పరిధిలోని మేడిగడ్డ తండా లో సోమవారం అర్ధరాత్రి ప్రమాదవశాత్తు నిప్పంటుకొని రెండు గడ్డి వాములు దగ్ధమయ్యాయి. తండాకు చెందిన నేనావత్ సోమ్లు, నేనావత్ మల్య నాయక్ లు తమ వ్యవసాయ పొలంలో పశువుల కోసం నిలువ చేసిన గడ్డి వాము లు ప్రమాదంలో పూర్తిగా కాలి పోయినట్లు బాధితులు చెప్పారు. కాలిపోయిన గడ్డివాము ల విలువ 60 వేల రూపాయలు ఉంటుందని వారు వివరించారు. పేద కుటుంబాలకు చెందిన తమను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని వారు కోరారు.

## గ్రామ విద్యుత్ సమస్యలు పరిష్కరిచండి...

### డీఈ శ్యాంసుదర్‌రెడ్డికి ఎలికట్ట గ్రామ సర్పంచ్ వినతి...



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్( జనవరి 06 ):ఎలికట్ట గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను గ్రామ సర్పంచ్ వాకిటి నవకిరణి షాద్‌నగర్ డివిజనల్ విద్యుత్ అధికారి శ్యాంసుందర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. మంగళవారం గ్రామ సర్పంచ్ నవకిరణినరసింహా పలువురు వార్డు సభ్యులు, గ్రామస్థులతో కలిసి డీఈ శ్యాంసుంద ర్‌రెడ్డికి గ్రామ విద్యుత్ సమస్యలు వివరించి పరిష్కరించాలని విన్నవించారు. సర్పంచ్ వినతికి డీఈ స్పందించి త్వరలో గ్రామ విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని వివరించనట్లు తెలిపారు. ట్రాన్స్‌పార్మర్లు, లోఓల్టేజీ తదితర సమస్యలతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారని ఇటీవలే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎలికట్ట గ్రామంలో విద్యుత్ సమస్యలను అధికారులతో మాట్లాడారు అని, ఎమ్మెల్యే సూచనలతో విద్యుత్ అధికారులను కలిసి సమస్యల గూర్చి చర్చించినట్లు వివరించారు. విద్యుత్ సమస్యల కారణంలో రైతులు, గృహ వినియోగదారులు, వ్యాపారస్థులు ఇబ్బదులు పడుతున్నారని, త్వరలో పరిష్కారం చూపాలని కోరినట్లు తెలిపారు. సాంకేతిక పరిశీలన చేసి విద్యుత్ అవరోధాలను తొలగించి విద్యుత్ సరఫరీ మెరుగుపడేలా చర్యలు చేపట్టనున్నట్లు డీఈ హామీ ఇచ్చినట్లు వివరించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ ఫిషర్‌మెన్ కమిటీ రాష్ట్ర నాయకులు బుడ్డ నర్సింహా ముదిరాజ్ వార్డు సభ్యులు గడ్డమీది శ్రీను, గోనేల రాము,గ్రామస్థులు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను పెంపొందించేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతో ఉపయోగం




## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్






పరిగి మేజర్ న్యూస్ (జనవరి 06)ః విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికితీస్తూ,వారిలో సృజనాత్మకతను పెంపొందించేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని, ఇలాంటి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థుల ప్రతిభ కనబడుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.మంగళవారం పరిగి నియోజకవర్గం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యా శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యా ప్రదర్శన ( సైన్స్ ఫేర్) కార్యక్రమానికి పరిగి శాసన శాసన సభ్యులు రామ్ మోహన్ రెడ్డిల తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జీవితంలో సైన్స్ అంటే చాలా ఇష్టం మని, నేను ఇంజనీర్ ను అయిన సైన్సుఇష్టపడతానని ,సమాజంలో ఉన్నత స్తానం లో ఎదగాలంటే మంచి చదువులు చదివి ఉపాధ్యాయులను, తల్లి తండ్రులను గౌరవించాలని తెలిపారు. విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనల్లోనూ ప్రతిభను చాటి జిల్లా ప్రతిష్టను పెంపొందించాలని సూచించారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబించే విధంగా సైన్స్ ఫేర్ లను విరివిరిగా నిర్వహించాలని, ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు పాల్గొనేలా ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. నేటి పోటీ ప్రపంచంలో కేవలం పాఠ్యాంశాలను నేర్చుకుంటే సరిపోదని,సామాజిక పరిస్థితులపై శాస్త్రీయ దృక్పథంతో ఆలోచిస్తూ సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యం ఉన్న వారికే ఉత్తమ అవకాశాలు లభిస్తాయని అన్నారు. విద్యార్థులు అందరు బాగా చదివి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. అనంతరం పరిగి శాసన సభ్యులు డాక్టర్ రామ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.... విద్యార్థులకు చిన్ననాటి నుండే సైన్సు పై ఆలోచన శక్తి పెంచే విధంగా విద్య బోధనా ఉండాలని, విద్యార్థుల్లో ప్రేరణను కలిగిస్తూ, భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలని, వారి సేవలు సమాజానికి, దేశానికి ఉపయోగపడేలా చూడాలన్నారు. ఇలాంటి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. రాష్ట ముఖ్య మంత్రి గారి చొరవతో కోట్ల రూపాయల వ్యయం తో పారిశ్రామిక వాడను ఏర్పాటు చేస్తున్నామని, 200 కోట్లతో వ్యయం తో యాంగ్ ఇండియా స్కూల్స్ ఏర్పాటు చేస్తునట్లు , ప్రతి మండలం లో ఒక మాడల్ స్కూల్ ఏర్పాటు చేసి ఇంగ్లిష్ మీడియం చదివి ఇంజనీర్లు, డాక్టర్ లు కావాలని, అన్ని విధాలుగా అభివృది చెందేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టు ఏర్పాటు చేసి, రోడ్ల పనులు పూర్తి చేస్తున్నామని, భవిష్యత్తులో ఉన్నత చదువులకు వెళ్ళే సౌకర్యాలు కలిపిస్తున్నమన్నారు. కష్ట పడి ఇష్టంగా చదివి మీరు అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. పలువురు ఉపాధ్యాయులు ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు.ఈ ప్రదర్శనలో ఏడు అంశాలలో 56 ప్రదర్శనలను తిలకించారు. గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమం లో ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, అసిస్టెంట్ డైరెక్టర్ వసి ముక్తార్, పరిగి తహసీల్దారు వెంకటేశ్వరి,మార్కెట్ చైర్మెన్ లు, మండల విధ్యాదికారులు, ఉద్యోగ సంఘాలు, ఉపాధ్యాయులు , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం కప్ ఆటల పోటీలకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

★ జిల్లా యువజన క్రీడల అధికారి సత్తార్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్న్యూస్ (జనవరి 06)ః సీఎం కప్ 2025-26 లో భాగంగా జిల్లా లో గ్రామ, మండల, అసెంబ్లీ, జిల్లాస్థాయిలో ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా యువజన క్రీడల అధికారి సత్తార్ తెలిపారు. గ్రామపంచాయతీ స్థాయిలో జనవరి 17 నుండి 22 వరకు అథ్లెటిక్స్, కబడ్డీ , కోకో, వాలీబాల్, యోగ 28 నుండి 31 జనవరి వరకు మండల స్థాయిలో అథ్లెటిక్స్, ఫుట్బాల్ ,కబడ్డీ కోకో ,వాలీబాల్ యోగ అసెంబ్లీ నియోజకవర్గాల్లో 3 నుండి 7 ఫిబ్రవరి వరకుఅథ్లెటిక్స్, బాస్కెట్బాల్, చెస్ సైక్లింగ్ ,ఫుట్బాల్, హ్యాండ్ బాల్, కబడ్డీ, కోకో, వాలీబాల్ మరియు యోగ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి 10 నుండి 14 వరకు ఆర్చరీ, అథ్లెటిక్స్,అత్యపత్య, బ్యాట్మెంటన్, బేస్ బాల్, బాస్కెట్బాల్, బాక్సింగ్, చెస్, సైక్లింగ్, ఫుట్బాల్, జిమ్నాస్టిక్స్, హ్యాండ్ బాల్, హాకీ, జూడో, కబడ్డీ, కరాటే, కోకో, కిక్ బాక్సింగ్, నెట్ బాల్, పవర్ లిఫ్టింగ్, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్, టైక్వాండో, వాలీబాల్, రెజ్లింగ్ లతో తో పాటు యోగ కార్యక్రమాన్ని కూడా నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆసక్తి గల యువతి, యువకులు http://satg.telangana.gov.in/cmcup/signup. ఆన్లైన్ పోర్టల్ నందు రిజిస్ట్రేషన్ చేసుకోవలసిందిగా ఆయన తెలిపారు.

# వికారాబాద్ పట్టణ ఎంఐఎం నూతన కమిటీ

★ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ ఉస్మాన్



వికారాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 06)ః ఎంఐఎం అధ్యక్షులు అసదుద్దీన్ ఓవైసీ, వికారాబాద్ఎంఐఎం పార్టీ ఇంచార్జ్ సమద్ బిన్ అబ్దాద్ ఆదేశానుసరం ఎంఐఎం వికారాబాద్ పట్టణ కమిటీని ఎంఐఎం వికారాబాద్ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ ఉస్మాన్ ఏర్పాటు చేసారు.ఈ కమిటీకి జాయింట్ సెక్రటరీలుగా మహమ్మద్ షరీఫ్, మహమ్మద్ మొహియుద్దీన్, షేక్ జలీల్, మహమ్మద్ నవాజ్ షరీఫ్, షేరు ఖాన్ ఎన్నుకోబడ్డారు. ట్రెజరర్ గా మహమ్మద్ ఇమ్రాన్, కమిటీ సభ్యులుగా మహమ్మద్ జాంగిర్, మహమ్మద్ సిరాజ్, అమీర్ ఖాన్, ఎజాజ్ ఖాన్, మహమ్మద్ ముజామిల్, యూత్ విభాగానికి మహమ్మద్ షేహాభాజ్ ఖాన్, మహమ్మద్ ముజాహిద్ లను ఎన్నుకొన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలలో ఏఐఎంఐఎం పార్టీ తరపున పోటీ చేసే సభ్యులను ఎంపిక చేయడంలో ఈ కమిటీ కీలకపాత్ర వహిస్తుందని... పదిమంది కౌన్సిలర్లను గెలిపించుకోవడమే లక్ష్యంగా ఈ కమిటీ కార్యాచరణ ఉంటుందని పట్టణ అధ్యక్షుడు ఉస్మాన్ తెలిపారు. అనంతరం ఆలంపల్లి కొత్తగాడి ఉర్దూ మీడియం పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలను పంపిణీ చేశారు. అలంపల్లి ఉర్దూ మీడియం పాఠశాలలో టాయిలెట్స్, డైనింగ్ హాల్ లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలపడంతో ఈ సమస్యను పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల పేరుతో జోరుగా ఇసుక దందా

▸▸ అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఐదు ట్రాక్టర్ల పట్టివేత ▸▸ ఇసుక అక్రమరవాణాపై కొరడాఝులుపించిన యాలాల ఎస్ఐ విఠల్ రెడ్డి





యాలాల మేజర్ న్యూస్ (జనవరి 06)ః ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ఐదు ట్రాక్టర్ను యాలాల ఎస్ఐ విఠల్రెడ్డి పట్టుకున్నారు.మండల కేంద్రానికి చెందిన రెండు ట్రాక్టర్లు ఇసుక అక్రమ రవాణా చేస్తున్నట్లు పోలీసులకు నమ్మదగిన సమాచారం మేరకు గ్రామస్తులు అడ్డుకొని పోలీసులకు అప్పగించారు. అగ్గనూర్, బెన్నూర్, కొకట్ సమీపంలో పోలీసులు ఇసుక తరలిస్తున్న టాక్టర్లను పట్టుకుని ఎలాంటి పత్రాలు లేకపోవడంతో పోలీసులు కేసు నమోదు చేసి ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ కు తరలించారు. జిల్లా ఎస్పీ స్నేహా మెహరా బాధ్యతలు చేపట్టిన తర్వాత అక్రమ ఇసుక రవాణా కట్టడి చేయాలని కొంతమంది ఇందిరమ్మ ఇండ్ల పేరిట కాగ్నా, కాకరవేణి నదుల నుండి ఇసుక అక్రమ రవాణా వెనక ఎంతటి వారున్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.ఇసుక మామూళ్లు ఎవరైనా ఇచ్చినా,తీసుకున్నా తమ దృష్టికి తీసుకురావాలని ఎస్ఐ సూచించారు.పోలీసుశాఖకు ఎవరూ డబ్బులు ఇవ్వవద్దని సూచించారు,యాలాల ఎస్ఐ విఠల్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ... అక్రమంగా ఇసుక తరలిస్తే ఎవరైనా పోలీసులకు సమాచారం ఇవ్వాలని అక్రమంగా ఇసుక తరలిస్తే ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని అన్నారు.

# మోమిన్పేట్ పిఎస్ సైబర్ వారియర్స్కు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 06)ః సైబర్ నేరాల నియంత్రణలో మరియు బాధితులకు సత్వర న్యాయం అందించడంలో విశేష ప్రతిభ కనబరిచిన మోమిన్పేట్ పోలీస్ స్టేషన్ సైబర్ వారియర్ (కానిస్టేబుల్) ఎం.డి. జావిద్ పాషా కు రాష్ట్ర స్థాయి పురస్కారం లభించింది. హైదరాబాద్లోని స్టేట్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి మరియు సైబర్ సెక్యూరిటీ అడిషనల్ డీజీ షికా గోయల్ చేతుల మీదుగా జావిద్ పాషా ప్రశంసా పత్రం మరియు నగదు బహుమతిని అందుకున్నారు. సైబర్ మోసాలకు గురైన బాధితుల నగదును రికవరీ చేయడంలో మరియు కేసుల ఛేదనలో పోలీస్ అధికారులకు సమన్వయం తో, ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ, చురుగ్గా వ్యవహరించిన జావిద్ పాషా ను వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా పోలీసుల కృషికి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు రావడం పట్ల ఎస్పీ హర్షం వ్యక్తం చేస్తూ, ఇదే స్ఫూర్తితో సైబర్ నేర రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారానికి బస్తీ బాట

★ కాలనీల్లో క్షేత్రస్థాయి పరిశీలన చేసిన విద్యుత్ అధికారులు



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 06)ః విద్యుత్ సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి తక్షణమే పరిష్కరించాలనే లక్ష్యంతో విద్యుత్ అధికారులు బస్తీలు, కాలనీల బాట పట్టారు. విద్యుత్ శాఖ ఏఈ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో విద్యుత్ సిబ్బంది ప్రజల మధ్యకు వెళ్లి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునే కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ప్రజా బాట' కార్యక్రమంలో భాగంగా అధికారులు పలు వీధులు, కాలనీల్లో పర్యటించి కాలనీవాసులను కలిసి వారి విద్యుత్ సంబంధిత సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సరఫరాలో అంతరాయాలు, లో వోల్టేజ్, లైన్ సమస్యలు తదితర అంశాలపై ప్రజలు చేసిన ఫిర్యాదులను నమోదు చేసుకుని, వాటిని త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.విద్యుత్ సమస్యల పరిష్కారానికి వినూత్నంగా ప్రజా బాట కార్యక్రమాన్ని విద్యుత్ శాఖ ప్రారంభించిందని, దీని ద్వారా ప్రజలకు నేరుగా సేవలు అందడంతో పాటు సమస్యలపై స్పష్టమైన అవగాహన కలుగుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ విజయ్ కుమార్తో పాటు విద్యుత్ సిబ్బంది, మాజీ కౌన్సిలర్ దొడ్ల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# వార్డు సమస్యలు పరిష్కరించాలని కమిషనర్‌కు వినతి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 06) మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మంగళవారం నాయకులు,వార్డు ప్రజలు మున్సిపల్ కమిషనర్ శంకర్ కు విజ్ఞప్తి చేశారు. వార్డులో డ్రైనేజీ, మిషన్ భగీరథ పైప్ లైన్,నల్లాలు, సిసి రోడ్లు, వీధిలైట్లు లేక ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. వార్డులో పాత గోడల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కమిషనర్ కు ఇచ్చిన వినతిపత్రం లో కోరారు. కార్యక్రమంలో నాయకులు, వార్డు ప్రజలు నాగిళ్ల జగన్, నారాయణ, బాల కిష్టమ్మ బక్కమ్మ, కృష్ణవేణి , పద్మ, లలిత , సునంద,బాలమణి, సంతోష, కవిత, భాగ్యమ్మ, కవిత, పల్లె శివ,ముజాహిద్, అలీమ్ హైమద్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై నమ్మకంతో.. సర్పంచ్‌లను గెలిపించిన మండల ప్రజలకు కృతజ్ఞతలు

## మండలంలోని కాంగ్రెస్ సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లకు ఈనెల 10న ఎమ్మెల్యే కసిరెడ్డిచే సత్కార కార్యక్రమం

## ప్రజలంతా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 06): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై అపార నమ్మకంతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వంలో తమ సమస్యలు పరిష్కరించబడి గ్రామాలు అభివృద్ధి చెందుతాయని మండలంలో అత్యధిక జి.పిల సర్పంచ్‌లుగా కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులను ప్రజలు గెలిపించినట్లు మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. మాడ్గుల మండలంలోని 34 గ్రామపంచాయతిలకు నర్సంపల్లి మినహా 33 జి.పిలలో డిసెంబర్ 17న నిర్వహించిన సాధారణ ఎన్నికల్లో 26 మంది కాంగ్రెస్ బలపర్చిన సర్పంచ్‌లు గెలుపొందగా నల్లవారిపల్లి జి.పిలో ఉమ్మడి అభ్యర్థిగా పోటీలో గెలిచిన సర్పంచ్ ఇటీవలే కాంగ్రెస్‌లో చేరినట్లు ఆయన వివరించారు. ఈమేరకు మంగళవారం మాడ్గులలో మాజీ ఎంపిపి అన్నెపాక జంగయ్య, కాంగ్రెస్ సీనియర్‌నేత సూధిని కొండల్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ ముదెంటి రజితదేవయ్యగౌడ్, ఉపసర్పంచ్ సూధిని శరత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, మాజీ ఎంపిటిసి ముదెంటి దేవయ్యగౌడ్, మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, ఏఎమ్‌సి డైరెక్టర్ పల్లె జంగయ్యగౌడ్, కాంగ్రెస్ నాయకులతో కలిసి మండల కాంగ్రెస్ అధ్యక్షులు విలేకరులతో మాట్లాడుతూ మాడ్గుల మండలంలో కాంగ్రెస్ మద్దతుతో గెలుపొందిన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లకు ఈనెల 10న మధ్యాహ్నం 12గంటలకు మాడ్గుల వాసవీ ఫంక్షన్‌హాల్లో సత్కార కార్యక్రమాన్ని ఏర్పాటుచేస్తున్నట్లు బికెఆర్ వివరించారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై కాంగ్రెస్ సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లను సత్కరించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అత్యధిక గ్రామపంచాయతిలలో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులను సర్పంచ్‌లుగా, వార్డుసభ్యులుగా గెలిపించిన ప్రజలందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈనెల 10న నిర్వహించే సత్కార కార్యక్రమానికి మండల ప్రజలు, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూధిని కోదండ వెంకట్‌రెడ్డి, పర్వతాలు, జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా ర్యాకల శ్రీనివాస్...



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్( జనవరి 06) :మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా చించోడ్ సర్పంచ్ ర్యాకల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. మంగళవారం ఏర్పాటు చేసిన మండల సర్పంచుల సమాఖ్య సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల సర్పంచులు ర్యాకల శ్రీనివాస్‌ని అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. అదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా మధురాపూర్ సర్పంచ్ ఎల్.శివారెడ్డి, ఉపాధ్యక్షులుగా ఆర్.బాబునాయక్, శమీమ్‌బేగం, కార్యనిర్వాహక కార్యదర్శులుగా ముదావత్ శ్రీనునాయక్, ఎంపీ ప్రవీణ్‌కుమార్, కార్యదర్శులుగా రాజగోపాల్‌రెడ్డి, రాజునాయక్, సహాయ కార్యదర్శులుగా ఆర్. మల్లేష్‌గౌడ్, చక్రటి శివకుమార్, ప్రచార కార్యదర్శులుగా శకుంతల ఆనంద్,జంగయ్య, కోశాధికారిగా భవానిసుజాతలను ఎన్నుకున్నారు. సంఘం ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీల అభివృద్ధికి కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్‌రెడ్డి, సర్పంచులు గోటిక గోపాల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, నర్సమ్మ, లావణ్య, రామకృష్ణ, రాజునాయక్, మల్లేష్‌గౌడ్, జ్యోతి శ్రీనివాస్, నవకిరణ్‌నర్సింలు, జ్యోతిర్మయి, అనురాధ, భూపాల్, కాంగ్రెస్ నాయకులు బాలరాజ్‌గౌడ్, బాదేపల్లి సిద్దార్థ,తుపాకుల శేఖర్, బుద్ధా నర్సింహముదిరాజ్ , రాయికల్ శ్రీనివాస్, జాంగారి రవి, జంగయ్య, హైదర్‌గోరీ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచుల సంఘం చైతన్య సదస్సును విజయవంతం చేయాలి : అధ్యక్షులు చింపుల సత్యనారాయణరెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 6) : తెలంగాణ పంచాయతీ ఛాంబర్ ఆధ్వర్యంలో ఈనెల 10న జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగే జిల్లా సర్పంచుల సంఘం చైతన్య సదస్సును విజయవంతం చేయాలని రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు చింపుల సత్యనారాయణరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం చేవెళ్లలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... గ్రామ ప్రజల ఆమోదంతో ఇటీవల సర్పంచులుగా ఎన్నికైన గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు రోడ్లు, డ్రైనేజీలు, గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ భవనాలు, కుల సంఘాల భవనాలు, విద్యాభివృద్ధి, మౌలిక సదుపాయాల అభివృద్ధి సాధించాలనే సంకల్పంతో ముందుకు సాగాలన్నారు. రంగారెడ్డి జిల్లా నుంచి రాష్ట్రానికి అధిక నిధులు వెళ్తున్నాయని, జిల్లా సర్పంచులకు ప్రత్యేక నిధి ఏర్పాటు చేసి సర్పంచ్‌కు నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లక్ష్యాలు హామీలు నెరవేర్చేందుకు సర్పంచులందరూ పార్టీలకతీతంగా ఐకమత్యంగా ఉండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా రావల్సిన నిధులు, విధులు, అధికారాల కోసం సంఘటితంగా పోరాడి సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో 1995లో సర్పంచుల స్థాపించడం జరిగిందని, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తన అధ్యక్షతన తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్ ఏర్పాటు చేశామన్నారు. సర్పంచుల సమస్యల పరిష్కారం కోసం పార్టీలకతీతంగా ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో తొలి సర్పంచుల సదస్సు నిర్వహిస్తున్నామని, జిల్లాలోని సర్పంచులు పార్టీలకతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశం అనంతరం జిల్లా సర్పంచుల సంఘం ఎన్నికల ఉంటుందని తెలిపారు. ఈసమావేశంలో జిల్లా సర్పంచుల సంఘం గౌరవ అధ్యక్షులు రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, సర్పంచులు గుండన్నగారి ప్రభాకర్‌రెడ్డి, గోటూరి రామచంద్రయ్యగౌడ్, జుట్టు రామస్వామి, మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం

★జల్‌పల్లిలో పారిశుద్ధ్య స్పెషల్ డ్రైవ్ పనులను పరిశీలించిన జోనల్ కమిషనర్ చంద్రకళ




జల్‌పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 06): పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, జల్ పల్లి సర్కిల్ పరిధిలోని పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకుంటున్నామని శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ అన్నారు. ఈ మేరకు జల్ పల్లిలో జరగబోయే షాతిహ్ పరీఫ్ దర్గా ఉర్సు ఉత్సవాల సందర్భంగా శానిటేషన్ డ్రైవ్ లో భాగంగా జల్ పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి వెంకట్రామ్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య పనులను మంగళవారం శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ పరిశీలించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ. జల్ పల్లి సర్కిల్ పరిధిలో పారిశుద్ధ్య పనులు, శుభ్రతపై ఎప్పటికప్పుడు చర్యలు, డ్రైనేజీ శుభ్రపరిచే పనులు తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించి, సంబంధిత కార్మికులకు అవసరమైన సూచనలు చేశారు. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా అధికారులు, సిబ్బందిని ఉపయోగించుకొని మురుగునీరు, పిచ్చి మొక్కలు తొలగించి, చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. పండుగలు, ఉత్సవాలు సజావుగా జరిగేలా అన్ని పనులను నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇస్రాత్ ఆయేషా, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వినీత్, సానిటరీ ఇన్స్పెక్టర్ మొయిన్ బాబా, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎం శ్రీనివాస్, సానిటరీ జవాన్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మైసిగండిలో ఆర్టీసి బస్‌స్టాప్ ఏర్పాటుకు మంత్రికి సర్పంచ్ వినతి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 06): దక్షిణ తెలంగాణలోనే ప్రముఖ దేవాలయమైన మైసిగండిలో అన్ని ఆర్టీసి డిపోలకు చెందిన బస్సులు ఆపేలా చర్యలు చేపట్టడంతో పాటు ప్రయాణీకుల సౌకర్యార్థం బస్టాప్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు మైసిగండి సర్పంచ్ జఠావత్ ప్రేమజవహర్‌లాల్ నాయక్ వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా మైసిగండిలో బస్టాప్ లేకపోవడంతో రాష్ట్ర నలుమూలల నుండి దేవాలయానికి వచ్చే భక్తులు, ప్రయాణీకులే కాకుండ విద్యార్థులు, స్థానికులంతా ఇబ్బందులకు గురవుతున్నట్లు మంత్రికి వివరించినట్లు సర్పంచ్ తెలిపారు. తమ వినతిపై మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ సానుకూలంగా స్పందించి మైసిగండిలో అన్ని డిపోల ఆర్టీసి బస్సులు ఆపేలా, బస్టాప్ ఏర్పాటుచేసేలా చర్యలు చేపట్టనున్నట్లు హామి ఇవ్వడం జరిగిందని సర్పంచ్ ప్రేమజవహర్‌లాల్ నాయక్ పేర్కొన్నారు. మంత్రిని కలిసి వినతిపత్రం అందజేసినవారిలో ఉపసర్పంచ్ కేతావత్ హీరాసింగ్‌నాయక్, మాజీ వార్డు సభ్యులు తులసిరామ్ నాయక్, నాయకులు సాయి, మాజీ ఎంపిటిసి ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నట్లు తెలిపారు.

# రైతులు ఫార్మర్ రిజిస్టర్ తప్పనిసరి చేయించాలి

## మండల వ్యవసాయ అధికారి లావణ్య



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 06) కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి కిసాన్ యోజన పథకం పొందడానికి రైతులు ఫార్మర్ రిజిస్టర్ తప్పనిసరి చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి లావణ్య మంగళవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రైతులు ఫార్మర్ ఐడి 11 అంకెలు తప్పనిసరని, మీ సమీపంలో ఉన్న మీసేవ కార్యాలయాలలో ఆధార్ కార్డు, రైతు పాస్ బుక్ తో నమోదు చేసినట్లయితే యూనిక్ ఐడి తో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు పొందవచ్చని తెలిపారు. దీనిద్వారా మోసాలని అరికట్టవచ్చని వ్యవసాయ అధికారి పేర్కొన్నారు. మండలంలో 23169 రైతులకు గాను 17362 మంది రైతులు పీఎం కిసాన్ యోజన లబ్ధిదారులు ఉన్నారని తెలిపారు. ఇప్పటికే అనేకమంది రైతులకు వారి సెల్ఫోన్లకు మెసేజ్ కూడా పంపించడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. మండలంలో 14,000 మంది రైతులు ఫార్మర్ ఐడి పొంది ఉన్నారని వివరించారు. మిగతా రైతులు మండలంలోని కందుకూరు,నేదునూరు రాజులూరు మీర్ఖాన్పేట్ గ్రామాలలో మీసేవ కార్యాలయాలకు ఆధార్ కార్డు, భూమి పాస్ బుక్ ఆధార్ కార్డుకు లింకు ఉన్న ఫోన్ నెంబర్తో వెళ్లి ఫార్మర్ ఐడి పొందాలని సూచించారు.

# యువకుడు అదృశ్యం



జల్‌పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 06):యువకుడు అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. జిహెచ్‌ఎంసి జల్ పల్లి సర్కిల్ వాదియే ముస్తఫా ప్రాంతానికి చెందిన సజీదాకు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆమె చిన్న కుమారుడు మహమ్మద్ సల్మాన్ (24) తుక్కుగూడలోని ఒక పాన్ షాపులో పనిచేస్తున్నాడు. ఈనెల 5న ఉదయం 6గంటలకు తన కుమారుడు పనికి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో ఆమె తన కుమారుడు గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో ఉన్న బంధువుల వద్ద వెతికిన ప్రయోజనం లేకపోవడంతో యువకుడి తల్లి సజీదా పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# మున్సిపల్ ఎన్నికల సన్నాహాలు వేగవంతం

▶▶ కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ▶▶ ఓటరు జాబితా సవరణలో రాజకీయ పార్టీల సమన్వయం కీలకం





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 06)ఃమున్సిపల్ ఎన్నికలను పారదర్శకంగా, న్యాయంగా నిర్వహించాలన్న లక్ష్యంతో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఎన్నికల యంత్రాంగం సన్నాహాలను వేగవంతం చేసింది. ఈ క్రమంలో ఓటరు జాబితా సవరణను అత్యంత ప్రాధాన్యంగా చేపట్టి, రాజకీయ పార్టీల సమన్వయంతో ప్రక్రియను ముందుకు తీసుకెళ్తున్నట్లు జిల్లా కలెక్టర్ మిక్కిలి నేని మను చౌదరి స్పష్టం చేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని 12 మున్సిపాలిటీలలో తొమ్మిది జిహెచ్ఎంసీలో విలీనమవగా, మిగిలిన మూడు మున్సిపాలిటీలు...మూడుచింతలపల్లి, ఎల్లంపేట్, ఆలియాబాద్... లో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ నిర్ణయానికి అనుగుణంగా ఓటరు జాబితా సవరణపై జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మంగళవారం కలెక్టరేట్ వీసీ హాల్‌లో అన్ని రాజకీయ పార్టీల సభ్యులతో నిర్వహించిన ఈ సమావేశంలో మేడ్చల్?మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ,.. త్వరలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో మున్సిపల్ పరిధిలో ఓటర్ల జాబితా సవరణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ ప్రక్రియలో రాజకీయ పార్టీలు సమన్వయంతో పనిచేసి తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఓటర్ జాబితా మ్యాపింగ్‌లో బోగస్ ఓట్లు, మృతుల పేర్లు, డబుల్ ఓట్లను తప్పనిసరిగా తొలగించాల్సిన అవసరాన్ని ఆయన స్పష్టం చేశారు. ఈసారి జరిగే ఎన్నికలు బ్యాలెట్ బాక్సుల ద్వారానే నిర్వహించనున్నట్లు తెలిపారు. వార్డుల పునర్వ్యవస్థీకరణలో బూతులు మారిన చోట్ల తగిన సవరణలు చేయాలని, ప్రజలకు అనుకూలంగా కాలనీలకు సమీపంలో పోలింగ్ బూతులు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. అవసరమైతే పోలింగ్ బూతుల సంఖ్యను పెంచాలని, మార్పులు?చేర్పుల కోసం సంబంధిత ఫారాల్లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. బూత్ లెవల్ ఏజెంట్ల ద్వారా బోగస్ ఓట్ల తొలగింపును వేగవంతం చేయాలని, నిజమైన మార్పులు ఏవైనా ఉంటే వెంటనే నమోదు చేయాలని తెలిపారు. కొత్త ఓటర్ల నమోదు నిరంతర ప్రక్రియని, అర్హులైన వారు ఫారం -6 ద్వారా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవచ్చని వివరించారు. అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రస్తావించిన సమస్యలు, సూచనలపై జిల్లా కలెక్టర్ మను చౌదరి సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ జేఎల్బీ హరిప్రియ, డిఆర్డిఓ సాంబశివరావు, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ మతిన్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలే లక్ష్యంగా కాంగ్రెస్ సమీకరణ

▶▶ ఎల్లంపేటలో పార్టీ శ్రేణులకు స్పష్టమైన దిశానిర్దేశం ▶▶ ప్రజల మధ్యకు వెళ్లి పనిచేయాలి

తోటకూర వజ్రేష్ యాదవ్ ▶▶ అధ్యక్షుడు విగ్నేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో విస్తృత సమావేశం





మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 06)ః మేడ్చల్ నియోజకవర్గంలోని ఎల్లంపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముఖ్య నాయకులు, కార్యకర్తల విస్తృత సమావేశం ఘనంగా నిర్వహించారు. ఎల్లంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎల్లంపేట పరిధిలోని సోను ఫంక్షన్ హాల్‌లో ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మేడ్చల్?మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఆయనతో పాటు రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, రాష్ట్ర సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ... రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఎల్లంపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో ప్రజల మధ్య ఉండి పనిచేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడే పార్టీ అని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. సమావేశంలో పార్టీ బలోపేతం, రానున్న మున్సిపల్ ఎన్నికల వ్యూహాలు, కార్యకర్తల బాధ్యతలపై విస్తృతంగా చర్చ జరిగింది. కార్యకర్తల సమన్వయంతోనే విజయం సాధ్యమని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పిసరి మహిపాల్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, ఎన్ఎస్‌యూఐ మేడ్చల్- మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు రాహుల్ యాదవ్, మేడ్చల్ మండల్ మాజీ అధ్యక్షులు రమణా రెడ్డి, ఎల్లంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్మీ సతీష్ మోత్కూరు గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ ఆనంద్‌కు సన్మానం



దోమ, మేజర్ న్యూస్ (జనవరి 06)ః దోమ మండలం మోత్కూరు గ్రామంలో నూతనంగా ఎన్నికైనటువంటి కొత్తపేట ఆనంద్ ని ఎస్సీ కాలనీకి చెందిన గోదా సతీష్ ఆర్మీ తన ఇంటికి వెళ్లి శాలువాతో పూలమాలతో సత్కరించారు. గ్రామం అభివృద్ధి చెందాలంటే సర్పంచ్ ప్రముఖ పాత్ర వహించాల్సి ఉంటుందని యువకులకు ప్రత్యేకమైన అవసరాలను తీర్చే విధంగా ముందుకు అడ్డుకు వేయాలని కోరారు. మోత్కూరు గ్రామంలో నీటి సమస్య ఇతర సమస్యలేమి ఉన్న కూడా సర్పంచ్ ముందు ఉండి అందరికీ న్యాయం జరిగే విధంగా పనిచేయాలని ఆయనకు విన్నవించారు. దేశానికి మేము సేవ చేస్తున్నాము ఆ భాగ్యం మాకు దొరికింది గ్రామానికి సేవ చేసే అదృష్టం మీకు దక్కింది కాబట్టి మీ సేవలు గ్రామానికి ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షులు, కొత్తపేట రాఘవేందర్,ఎస్సీ కాలనీ యువకులు రమేష్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల హక్కుల పోరాటానికి బలం

▶▶ మేడ్చల్ దివ్యాంగుల జిల్లా అధ్యక్షుడిగా మందల గంగారెడ్డి

▶▶ జిల్లా కలెక్టర్ ని కలిసిన నూతన కమిటీ





శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 06)ః వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్‌పిఆర్‌డి ఇండియా ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి దివ్యాంగుల జిల్లా స్థాయి సదస్సు శామీర్‌పేటలోని మిరియాల కిషన్‌రావు హాల్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా పెద్ద సంఖ్యలో దివ్యాంగుల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు. త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో దివ్యాంగులకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని, దివ్యాంగుల పింఛన్‌ను రూ. 4 వేల నుంచి రూ. 6 వేల వరకు పెంచాలని, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించేలా తక్షణ చర్యలు చేపట్టాలని సదస్సు ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ సందర్భంగా ఎన్‌పిఆర్‌డి ఇండియా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నూతన కమిటీని 28 మంది సభ్యులతో ఎన్నుకున్నారు. జిల్లా దివ్యాంగుల అధ్యక్షుడిగా మందల గంగారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సామిలేటి ధనరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొండ చంద్రయ్య ఎన్నికయ్యారు. నూతన కమిటీ సభ్యులకు సంఘం జాతీయ అధ్యక్షులు తుడుం రాజేందర్, రాష్ట్ర అధ్యక్షులు దైనంపల్లి మల్లికార్జున్, జిల్లా ఇంచార్జ్ దామేర రాజేందర్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. కలెక్టర్ అభినందనలు: ఎన్‌పిఆర్‌డి ఇండియా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మందల గంగారెడ్డితో పాటు నూతన కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ మను చౌదరిను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ, మందల గంగారెడ్డిని శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. జిల్లాలో దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి బస్తీ బాట

★ కాలనీల్లో క్షేత్రస్థాయి పరిశీలన చేసిన విద్యుత్ అధికారులు



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 06)ః విద్యుత్ సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి తక్షణమే పరిష్కరించాలనే లక్ష్యంతో విద్యుత్ అధికారులు బస్తీలు, కాలనీల బాట పట్టారు. విద్యుత్ శాఖ ఏఈ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో విద్యుత్ సిబ్బంది ప్రజల మధ్యకు వెళ్లి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునే కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ప్రజా బాట' కార్యక్రమంలో భాగంగా అధికారులు పలు వీధులు, కాలనీల్లో పర్యటించి కాలనీవాసులను కలిసి వారి విద్యుత్ సంబంధిత సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సరఫరాలో అంతరాయాలు, లో వోల్టేజ్, లైన్ సమస్యలు తదితర అంశాలపై ప్రజలు చేసిన ఫిర్యాదులను నమోదు చేసుకుని, వాటిని త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి వినూత్నంగా ప్రజా బాట కార్యక్రమాన్ని విద్యుత్ శాఖ ప్రారంభించిందని, దీని ద్వారా ప్రజలకు నేరుగా సేవలు అందడంతో పాటు సమస్యలపై స్పష్టమైన అవగాహన కలుగుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ విజయ్ కుమార్‌తో పాటు విద్యుత్ సిబ్బంది, మాజీ కౌన్సిలర్ దొడ్ల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# శాసనసభలో కుల్కచర్ల ప్రస్తావన..



అసెంబ్లీ సమావేశంలో మాట్లాడుతున్న పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్



డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు భీంరెడ్డి

- తెలంగాణ శాసనసభలో పరిగి ఎమ్మెల్యే టిఆర్ఆర్ నోట బోలుసాని మాట
- అసెంబ్లీ నిండు సభలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, పేరును ప్రస్తావించిన రామ్మోహన్ రెడ్డి
- సీనియర్ నాయకుడికి లభించిన గౌరవానికి పార్టీ శ్రేణుల్లో వెల్లువెత్తిన హర్షాతిరేకాలు

కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 06): గత నాలుగు రోజులుగా తెలంగాణ శాసనసభలో శీతాకాల సమావేశాలు నడుస్తున్న క్రమంలో మంగళవారం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ అధ్యక్షతన యధావిధిగా చర్చ జరుపుతున్న వేళ పరిగి నియోజకవర్గము మొత్తం సెల్ ఫోన్లలో వెలువడుతున్న ప్రసార సాధనాలను వీక్షిస్తున్న క్రమంలో, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి నోట కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపే పేరు వినబడింది. ఆ పేరే డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు బొలుసాని భీంరెడ్డి, కుల్కచర్ల మండలంలో చేయాల్సివున్న పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా, సేవాగుణం, మానవతా దృక్పథం కలిగివున్న, డిసిసి జిల్లా ఉపాధ్యక్షులుగా పనిచేస్తున్న భీంరెడ్డి మీకు తెలుసు అధ్యక్షా...అన్నమాట నిండు అసెంబ్లీ సభలో పరిగి శాసనసభ్యులు టి. రామ్మోహన్ రెడ్డి నోట రావడంతో కుల్కచర్ల మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో చర్చించే అంశంగా మారింది. ఈ సందర్భంగా తన జీవితమంతా పార్టీ పటిష్టతను కాపాడేందుకు నిరంతరం కృషిచేసిన మహా నాయకుడికి శాసనసభలో లభించిన గౌరవానికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు.

## కార్మికుల హక్కుల కోసం 75 సంవత్సరాలుగా 1104 యూనియన్ అండగా నిలవడం అభినందనీయం

### మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి




తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జనవరి 06 ) : కార్మికుల హక్కుల సాధన కోసం తమ వంతు కృషి చేస్తామని కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి అన్నారు. మంగళవారం తుర్కయంజాల్ డివిజన్ పరిధిలోని బిఎమ్ఆర్ సార్థ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ ప్లాటినం జూబ్లీ వేడుకలకు మంత్రి వివేక్ వెంకట స్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా యూనియన్ నాయకులు కార్మికుల సమస్యలపై మంత్రికి మెమోరాండ అదజేశారు. అనంతరం మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ 75 సంవత్సరాలు పూర్తి చేసుకుని కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం అభినందనీయమన్నారు. కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్, ఒకే పనికి వేర్వేరు సర్వీస్ రూల్స్, వేతన సవరణ, కార్మికులకు ప్రమాద భీమా, పెన్షన్, ఆర్టిజన్ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. రాష్ట్రంలో గృహ జ్యోతి పథకం ప్రజల్లో విజయవంతంగా అమలవుతుందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ విద్యుత్ లో అంతరాయం వచ్చినప్పుడు కార్మికులు తక్షణమే స్పందించి తక్షణమే చర్యలు తీసుకుంటున్నారన్నారు. అనంతరం ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా కార్మికుల హక్కుల సాధన కోసం 75 సంవత్సరాలుగా తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ పని చేసిందన్నారు. బిఆర్ఎస్ హయాంలో కార్మికులు హక్కులను కోల్పోయారని, అలాంటి సమయాల్లో యూనియన్ కార్మికులకు అండగా నిలిచిందన్నారు. రాష్ట్రంలో ఆర్టిజన్ కార్మికుల సమస్య కీలక ఉందన్నారు. ఎలక్ట్రిసిటీ కార్మికుల సమస్యల పరిష్కారానికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి యూనియన్లు బలంగా పోరాటం చేస్తాయన్నారూ. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని, కనీసం ఉద్యమకారులకు గుర్తింపు లేకుండా చేసిందన్నారు. ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం చక్కగా పరిపాలిస్తుందన్నారు. కార్మికుల హక్కులను రాష్ట్ర ప్రభుత్వం కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు వి. వెంకటేశ్వర్లు, కార్యనిర్వాహక అధ్యక్షులు కే. రాజేందర్, ప్రధాన కార్యదర్శి సాయిబాబు, అదనపు ప్రధాన కార్యదర్శి వరప్రసాద్, సలహాదారులు జనార్దన్ రెడ్డి, సంతోష్ కుమార్, సర్వేశ్వర్, మురళీమోహన్, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మగారి పెంటా రెడ్డి మృతి పట్ల కాంగ్రెస్ నేతల సంతాపం

- పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన తోటకూర వజ్రేష్ యాదవ్
- విజయానంద్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 06): శ్రీరంగవరం మాజీ సర్పంచ్ విజయానంద్ రెడ్డి తండ్రి, మేడ్చల్ మండల్ మాజీ సొసైటీ డైరెక్టర్ అమ్మగారి పెంటా రెడ్డి నిన్న సాయంత్రం స్వర్గస్థులయ్యారు. ఆయన మృతితో శ్రీరంగవరం గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల్లో విషాద వాతావరణం నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న మేడ్చల్?మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ అంతిమ యాత్ర కి వెళ్లి పెంటారెడ్డి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విజయానంద్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,.. అమ్మగారి పెంటా రెడ్డి సేవాభావంతో ప్రజల మధ్య విశేష గుర్తింపు పొందారని, ఆయన మృతి సమాజానికి తీరని లోటని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ దేవుడు వారికి మనోధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ నివాళుల కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పిసరి మహిపాల్ రెడ్డి, మేడ్చల్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమణారెడ్డి, ఎల్లంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ విగ్నేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులువరదారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బాల్ రెడ్డి, దాది బిక్షపతి, దాది నరసింహా, నాగార్జున రెడ్డి,ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మృతునికి శ్రద్ధాంజలి ఘటించారు.

# ప్రభుత్వం ప్రజా సమస్యలపై నిఘా పెట్టాలి




మణికొండ , మేజర్ న్యూస్ (జనవరి 06): ప్రభుత్వం ప్రజా సమస్యలపై నిఘా పెట్టాలని బిఆర్ఎస్ నాయకులు సీతారాం దూళిపాళ అన్నారు. మణికొండలోని బిఆర్ఎస్ నాయకులు చెపట్టిన మీ సమస్య మాభాద్యత కార్యక్రమంలో భాగంగా మగళవారం డాలర్ హిల్స్, పాషా కాలనీ పరిసర ప్రాంతాలలో ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు అయినా కూడా పేదలకు సరైన వైద్య, విద్య లభించడం లేదని కుటుంబ పోషనకోసం కష్టపడడటమే కాకుండా చిరు వ్యాపారాలు చూసుకుంటూ జీవనం సాగించాల్సి వస్తుందని అన్నారు. అలాగే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఫ్రీ బస్ వలన ఆటో డ్రైవర్ల బతుకులు ఆగం అయ్యాయని ప్రభుత్వం చోరవ చూపి వారిని ఆదాయ మార్గం చూపించాలని పైనాన్స్‌లపై తెచ్చిన ఆటోలను బ్యాంకు వారు తీసుకెళ్తున్నారని వాపోయారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాధ్‌రెడ్డి, అందె లక్ష్మణ్‌రావు, సంగం శ్రీకాంత్, కిరణ్ యాలల, షేక్ ఆరిఫ్, సుమనళిని, సుమన్, దేవిప్రియ, బిందు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధికి పెద్దపీట

### కాంగ్రెస్ నాయకులు బుక్క పాండురంగ రెడ్డి



కందుకూరు మేజర్ న్యూస్ జనవరి 06 కాంగ్రెస్ ప్రభుత్వం లో గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుక్క పాండురంగారెడ్డి అన్నారు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి సహకారంతో పులిమామిడి గ్రామానికి ఐమాక్స్ లైట్ల కొరకు హెచ్ఎండిఏ నిధుల నుండి నాలుగు లక్షల రూపాయలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ పాలకవర్గం తీర్మానించిందని తెలిపారు. కార్యక్రమంలో మునగాల రమేష్, గంగాధర్ రెడ్డి, రమేష్, సుధాకర్, చంద్రయ్య, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# కీసర గుట్ట ఆలయ చైర్మన్‌గా తటాకం వెంకటేశ్ శర్మ

## నేడు ప్రమాణ స్వీకారోత్సవం

కీసర, మేజర్ న్యూస్ (జనవరి 06): కీసర గుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్‌గా ఆలయ ఫౌండర్ ఫ్యామిలీ సభ్యులు తటాకం వెంకటేశ్ శర్మ నేడు ఉదయం 11 గంటలకు బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ సందర్భంగా కీసర గుట్ట ఆలయ ప్రధాన మండపంలో వేద పండితుల సమక్షంలో దేవాదాయ శాఖ కమిషనర్ ద్వారా ప్రమాణస్వీకారోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహక అధికారి కట్టా సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. ఈ ఆలయంలో ఫౌండర్ ఫ్యామిలీ సంప్రదాయం ప్రకారం ప్రతి సంవత్సరం ఫౌండర్ ఫ్యామిలీకి చెందిన ఒకరు చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తారని ఆయన వెల్లడించారు. ఈ విధానం ద్వారా ఆలయ పరంపర, ఆచారాలు, సంప్రదాయాలు నిరంతరంగా కొనసాగుతూనే పరిపాలనలో స్థిరత్వం నెలకొంటోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహక అధికారి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ,.. ఆలయ ఆస్తుల పరిరక్షణ, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన, ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత బలోపేతం చేయడమే దేవస్థానం ప్రధాన లక్ష్యమని అన్నారు. నూతన చైర్మన్ నాయకత్వంలో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతంగా ముందుకు సాగుతాయనే విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ అభివృద్ధి ప్రదాతలు, భక్తులు, ప్రజా ప్రతినిధులు, పలువురు ప్రముఖులు హాజరుకానున్నారని ఆయన తెలిపారు.



# మున్సిపల్ ఎన్నికల సమరానికి సిద్ధం

- రిజర్వేషన్లపై సర్వత్రా రాజకీయ చర్చ.
- ఎంసీపల్లి చైర్మన్ బీసీ మహిళ – అలియాబాద్ జనరల్ అనే ప్రచారం
- అధికార పార్టీకి దీటుగా ప్రతిపక్షాల వ్యూహాలు
- 'మేమేమీ తక్కువ కాదు' అంటున్న బీజేపీ







శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 06): రాబోయే మున్సిపాలిటీ ఎన్నికలకు ముందుగానే అధికార, ప్రతిపక్ష రాజకీయ పార్టీలు సమరానికి సిద్ధమవుతున్నాయి. అభ్యర్థులను బరిలోకి దించేందుకు ఆయా పార్టీల్లో అంతర్గత చర్చలు, సమావేశాలు జోరుగా సాగుతున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే వార్డు స్థాయిలో సమావేశాలు నిర్వహిస్తూ ఎన్నికల సన్నాహక కార్యక్రమాలను ప్రారంభించింది. అలియాబాద్, ఎంసీపల్లి మున్సిపాలిటీలకు ఇవే తొలి ఎన్నికలు కావడంతో ఈ రెండు మున్సిపాలిటీలపై ఆధిపత్యం సాధించేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక వ్యూహాలతో ముందుకు సాగుతోంది. అదే సమయంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ కూడా బలమైన అభ్యర్థులను రంగంలోకి దించేందుకు కసరత్తు చేస్తోంది. ఇప్పటివరకు బహిరంగ సమావేశాలు నిర్వహించకపోయినా, క్షేత్రస్థాయిలో నాయకులతో సంప్రదింపులు కొనసాగుతున్నట్లు సమాచారం. చైర్మన్ రిజర్వేషన్‌తో పాటు వార్డు రిజర్వేషన్లు ఇంకా అధికారికంగా ప్రకటించకపోయినా, ఏ వార్డుకు ఏ రిజర్వేషన్ వచ్చే అవకాశముందనే అంశంపై రాజకీయ వర్గాల్లో చర్చ జోరందుకుంది. దీనికి అనుగుణంగా అధికార, ప్రతిపక్ష పార్టీలు ఇప్పటి నుంచే బలమైన అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారిస్తున్నాయి.

**చైర్మన్ పదవి ఎవరిని వరించనుంది**

ఎంసీపల్లి మున్సిపాలిటీలో చైర్మన్ పదవి బీసీ మహిళకు, అలియాబాద్ మున్సిపాలిటీలో జనరల్‌కు రిజర్వ్ అవుతుందనే ప్రచారం విస్తృతంగా సాగుతోంది. అయితే ఈ అంశంపై స్పష్టత రావాలంటే అధికారికంగా రిజర్వేషన్లు ప్రకటించే వరకు వేచి చూడాల్సిందేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**అధికార పార్టీకి దీటుగా బీఆర్ఎస్ పోటీ:**

మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు దీటుగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను నిలబెట్టి తమ సత్తా చాటుతామని ఆ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు రెండు మున్సిపాలిటీలపై తమదే గెలుపు అని కాంగ్రెస్ పార్టీ నేతలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో బీజేపీ నాయకులు కూడా పోటీలో వెనుకడుగు వేయబోమని, గణనీయమైన సంఖ్యలో వార్డు కౌన్సిలర్లను గెలిపించి చైర్మన్ ఎన్నికల్లో కీలక పాత్ర పోషిస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. మొత్తంగా అలియాబాద్, ఎంసీపల్లి మున్సిపాలిటీలలో త్రిముఖ పోటీ రాజకీయంగా ఆసక్తికరంగా మారుతోంది.

## టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలసి పార్టీ నాయకులు



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 06): నూతన సంవత్సరం పురస్కరించుకొని టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను, ఆల్ ఇండియా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు గిడుగు రుద్రరాజులను మంగళవారం కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, పీర్జాదీగూడ మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, ఘణపూర్ మాజీ సర్పంచ్ బద్దం గోపాల్ రెడ్డి, నాయకులు మెరుగు నరేష్ గౌడ్ లు మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి శుభాకంక్షలు తెలిపారు.

## 5 రోజులు మిషన్ భగిరథ నీరు బంద్

★ మిషన్ భగీరథఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్



వికారాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 06): జనవరి 7 నుండి జనవరి 11వరకు త్రాగు నీటి సరఫరా లో అంతరాయం ఏర్పడ్తుందని మిషన్ భగీరథఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్లూరు నుండి గౌరిదేవిపల్లి వద్ద వాల్వ్ మరమ్మత్తుల నిర్వహణ కారణంగా ముడి నీరు రానందున వికారాబాద్ , తాండూర్, పరిగి నియోజకవర్గ పరిధిలో ఉన్నా మున్సిపాలిటీ మరియు గ్రామాలకు నీటి సరఫరా చేయలేకపోతున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు ఈ అంతరాయాన్ని గుర్తించి సహకరించ వలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## పారిశుధ్య కార్మికులకు పనిముట్ల పంపిణీ

★ గ్రామ సర్పంచ్ మడ పతి చరణ్



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జనవరి 06): తాండూరు మండల పరిధిలోకి జినుగుర్తి గ్రామం పరిశుద్ధ కార్మికులకు గ్రామ సర్పంచ్ మడపతి చరణ్ మంగళవారం వారికి అవసరమైన గ్లౌజులు, పారలు, చీపుర్లు వంటి సాధనాలు అందించారు అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ఇది వారి పనిని సులభతరనీ,,కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి ఇది ఒక మార్గం. పనిముట్లు: గ్లౌజులు, పారలు, చీపుర్లు, బ్రష్‌లు, చెత్త కుండీలు వంటివి. వస్త్రాలు: యూనిఫామ్‌లు, బూట్లు, ఎప్రాన్‌లు, తువ్వాళ్లు వంటివి. లక్ష్యం: కార్మికుల భద్రతను పెంచడం, వారి పనిని సులభతరం చేయడం, వారి కృషికి గుర్తింపు ఇవ్వడం. మన బాధ్యత అని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు. పాల్గొన్నారు.



రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పట్టణంలో గల తహసీల్దార్ కార్యాలయం నందు ఉన్న వేర్ హౌస్ ను సందర్శించి పరిశీలించారు. కలెక్టర్ తో పాటుట్రైని కలెక్టర్ హర్ష చౌదరి, ఇంచార్జి అదనపు కలెక్టర్ రాజేశ్వరి, ఆర్ డి ఓ వాసు చంద్ర, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నెమత్ హాలీ ఉన్నారు.
వికారాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 06):

## గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకం

## సర్పంచ్‌లకు సన్మానం



బొంరాస్‌పేట్, మేజర్‌న్యూస్ (జనవరి 6): గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకమని కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్ అన్నారు. మంగళవారం బొంరాస్‌పేట్ మండలంలోని మెట్లకుంట గ్రామ సర్పంచ్ బోగవని ఉమాదేవి నర్సిములునాయుడు, బొంరాస్‌పేట్ సర్పంచ్ కొవ్వూర్ వీరేశంలింగం, తుంకిమెట్ల సర్పంచ్ ఎర్ర ఎల్లమ్మను శాలువాలతో సన్మానించి సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి కొడంగల్ నియోజకవర్గాన్ని అన్నీ విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కోట్లాది రూపాయలు మంజూర్ చేస్తున్నారన్నారు. సర్పంచ్‌లు గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. గ్రామాలు, తండాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బలిజ మల్లేశ్, కాంగ్రెస్ యువ నాయకులు బాల్‌రాజ్‌గౌడ్, సంతోష్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రేస్ కార్యాచరణకు శ్రీకారం

- మూడు చింతలపల్లిలో నేడు పార్టీ కార్యాలయ ప్రారంభం
- మున్సిపల్ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 06): మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పోతారం చౌరస్తా వద్ద నేడు మధ్యాహ్నం 1 గంటలకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించనున్నట్లు మంగళవారం ఎంసీపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యాలయ ప్రారంభ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్,ఎస్. హరివర్ధన్ రెడ్డి, పీసరి మహిపాల్ రెడ్డి హాజరుకానున్నారు. అలాగే ఏఎంసీ చైర్మన్ బొమ్మల పల్లి నర్సింహులు యాదవ్, గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, మేడ్చల్ ఏ – బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, బీ – బ్లాక్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి కూడా కార్యక్రమానికి విచ్చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి మూడు చింతలపల్లి మున్సిపాలిటీ మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యాలయ ప్రారంభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్ పిలుపునిచ్చారు.

## ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుగా డిల్లీ భాను ప్రసాద్



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 06): అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుగా డిల్లీ భాను ప్రసాద్ నియమితులయ్యారు. ఈ నెల 3, 4, 5, తేదీలలో శంషాబాద్ లో జరిగిన 44వ రాష్ట్ర మహాసభలలో రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం అన్నోజిగూడ చెందిన డిల్లీ భాను ప్రసాద్ ని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుగా రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు డా. రావులకృష్ణ, రాంబాబు లు ప్రకటించారు. ఈ సందర్భంగా భాను ప్రసాద్ మాట్లాడుతూ ...నా పై నమ్మకంతో ఈబాధ్యతను అప్పజెప్పిన తెలంగాణ రాష్ట్ర శాఖకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించడం కోసం నా వంతు కృషి చేస్తానన్నారు. చదువుతో పాటు విద్యార్థి పరిషత్ లో పని చేయడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.

# ఇందిరమ్మ మైనారిటీ మహిళ యోజన స్కీంకు దరఖాస్తుల ఆహ్వానం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి06) ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన స్కీం కు ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ మైనార్టీ మహిళ యువజన స్కీం తో పాటు, రేవంత్ అన్న కా సహారా మిస్కీనో కే లిఏ పథకానికి ప్రభుత్వం ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియను తిరిగి ప్రారంభించినట్లు ఆయన వివరించారు. ఇట్టి స్కీం కు అర్హులైన ముస్లింఫకీర్, దూదేకుల, ముస్లిం బలహీన వర్గాలకు చెందిన లబ్ధిదారులు ఈనెల 10 తేదీ వరకు ఆన్లైన్ దరఖాస్తులను మీ సేవ కేంద్రాలలో సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ లబ్ధిదారులను కోరారు.

## ఎస్సీ గురుకుల ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



కందుకూర్, మేజర్ న్యూస్ (జనవరి 06):తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ఉద్యోగ ఉపాధ్యాయ అధ్యాపకుల సంఘం క్యాలెండర్ ను ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించుటకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎస్సీ గురుకుల పాఠశాలల్లో ఉదయం 8:00 నుండి సాయంత్రం 4:30 వరకు అమలులో ఉన్న టైం టేబుల్ ను ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4:30 వరకు వెంటనే మార్చి విద్యార్థులకు న్యాయం చేయాలని, ప్రస్తుతం అమలులో ఉన్న టైం టేబుల్ ప్రకారం విద్యార్థి ఉదయం ఏడు గంటలకు అల్పాహారం తిని మధ్యాహ్నం భోజనం ఒంటిగంటకు చేస్తున్నారని, ఉదయం అల్పాహారం మధ్యాహ్న భోజనానికి మధ్యలో ఆరుగంటల సమయం ఉండడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారనే విషయాన్ని మంత్రికి వివరించారు. ప్రస్తుత టైం టేబుల్ మార్పు, నైట్ స్టే డ్యూటీల నుండి ఉపాధ్యాయులకు మినహాయింపు, నైట్ స్టే డ్యూటీలకు ప్రత్యేకంగా వార్డెన్ లను లేదా నైట్ వాచ్మెన్ల నియామకం, సెలవు దినాలలో పనిచేసిన ఉపాధ్యాయులకు సీసీఎల్ మంజూరు, అన్ని క్యాడర్ల ఉద్యోగ ఉపాధ్యాయులకు వెంటనే పదోన్నతులు కల్పించటం, అన్ని పాఠశాలలో కామన్ స్టాపింగ్ పాటర్న్ అమలు చేయటం, అదనపు హెల్త్ సూపర్వైజర్ల నియామకం, ఆర్ట్ , క్రాఫ్ట్ , మ్యూజిక్ ఉపాధ్యాయులకు పదోన్నతులు, ప్యారిటీ స్కేల్స్ అమలు చేయటం లాంటి దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ప్రధాన సమస్యలను టి.జి.ఎస్.డబ్ల్యూ.ఆర్.ఈ.టి.ఎల్.ఎ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆవుల సైదులు మంత్రికి వివరించి తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలంటూ వినతి పత్రం అందజేశారు. విద్యార్థుల, ఉపాధ్యాయులను విషయాలను ఓపికతో విన్న మంత్రి వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ఉద్యోగ ఉపాధ్యాయ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆవుల సైదులు, ప్రధాన కార్యదర్శి పోలు జోసెఫ్, కార్యనిర్వాహక అధ్యక్షులు ఏనుగుల సంతోష్, ఉపాధ్యక్షులు ఆవ మల్లయ్య, అరుణ్ కుమార్ , కోశాధికారి కృష్ణారెడ్డి, సంయుక్త కార్యదర్శి ప్రణవ్, చార్మినార్ జోన్ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బడంగ్ పేట్ సర్కిల్16లో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌కు దిగ్విజయం




బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 06): శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ ఆదేశాలతో బడంగ్ పేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ త్రిల్లేశ్వర్ రావు ఆధ్వర్యంలో ప్రతి కాలనీలో విస్తృత శుభ్రత కార్యక్రమం.జిహెచ్ఎంసి శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ ఆదేశాల మేరకు బడంగ్ పేట్ సర్కిల్16లో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ను ఘనంగా నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ త్రిల్లేశ్వర్ రావు ఆధ్వర్యంలో ప్రతి డివిజన్‌లోని పలు కాలనీలను కవర్ చేస్తూ ఈ ప్రత్యేక శుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ స్వయంగా పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ శానిటేషన్ పనులను ప్రత్యేకంగా పర్యవేక్షించారు.శానిటేషన్ సిబ్బందికి పరిశుభ్రతపై కీలక సూచనలు,అవసరమైన సలహాలు అందజేశారు. ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ఈ డ్రైవ్‌ను నిర్వహిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.57వ డివిజన్ పరిధిలో శివాజీ చౌక్, కళావతి నగర్ కమాన్, అల్మాస్ గూడ, సాగర్ రోడ్డు గుర్రం గూడ, నాదర్గుల్ గవర్నమెంట్ కాలనీలోని జివిపీలను పూర్తిగా శుభ్రం చేశారు.58వ డివిజన్లో ప్రశాంతి హిల్స్, బడంగ్ పేట్ కమాన్, హుడా కమ్యూనిటీ హాల్, రైతు బజార్ ప్రాంతాల్లోని జివిపీలను శుభ్రపరచి అక్కడ ముగ్గులు వేసి పరిశుభ్రతకు నాంది పలికారు. అలాగే లైసెమ్ స్కూల్, సిర్ల హిల్స్, పెద్ద చెరువు, గ్రేవ్‌యార్డ్ జివిపీల వద్ద కూడా శుభ్రత పనులు చేపట్టారు.59వ డివిజన్లో గాయత్రి నగర్, అంబేద్కర్ నగర్, జిల్లెలగూడ, కల్లు కాంపౌండ్ ఆర్సి రోడ్, డీఎన్ఆర్ కాలనీ, ఓల్డ్ సిల్వర్ డ్రాప్ స్కూల్, వీరమణి కాలనీల వద్ద జివిపీలను శుభ్రం చేశారు.60వ డివిజన్లో మీర్‌పేట్ మెయిన్ రోడ్, పెట్రోల్ బంక్, మీర్‌పేట్ ఎక్స్ రోడ్,
ఎస్ ఎల్ ఎన్ ఎస్ కాలనీ, ఎం ఎల్ ఆర్ కాలనీ, ప్రగతి కాలనీ ప్రాంతాల్లో జివిపీలను శుభ్రపరిచారు.అదేవిధంగా 61, 62వ డివిజన్లలో కూడా పలు ప్రాంతాల్లో జివిపీల వద్ద శానిటేషన్ పనులను విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏ ఈ హరీష్, ఎస్‌డబ్ల్యుఎం ఏఈ గంగాప్రసాద్, సర్కిల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ యాదగిరి, ఈఈ ఇంజనీర్ రాము, సీనియర్ మరియు జూనియర్ అసిస్టెంట్లు, వార్డ్ ఆఫీసర్లు, జవాన్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులుపాల్గొన్నారు.
మొత్తానికి బడంగ్ పేట్ సర్కిల్16లో నిర్వహించిన ఈ శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ పరిశుభ్రమైన కాలనీలు ఆరోగ్యమైన ప్రజలు అనే లక్ష్యానికి దారి చూపిందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బడంగ్‌పేట్ సర్కిల్ డీసీ కమిషనర్ ను శాలువాతో సత్కరించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

- బాలాపూర్ మండల్ సమస్యలపై చర్చ
- సామాజిక న్యాయం, అభివృద్ధిపై వినతిపత్రం



బాలాపూర్, మేజర్ న్యూస్(జనవరి 06):
జిహెచ్ఎంసి శంషాబాద్ జోనల్ కార్పొరేషన్ పరిధిలోని బడంగ్‌పేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌ను బాలాపూర్ మండల్ ఎమ్మార్పీఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మండలంలోని దళిత, బడుగు వర్గాల సమస్యలు, మౌలిక సదుపాయాలపై అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.
ఈ కార్యక్రమంలో బోర్ర రవి మాదిగ ఎమ్మార్పీఎస్ బాలాపూర్ మండల్ ఇన్‌చార్జ్ తో పాటు ఎమ్మార్పీఎస్ నాయకులు మస్కూరి సుధాకర్, డీకే నరసింహన్న, సోంపురం అంజి ఉన్నారు. మండలంలో శానిటేషన్, రోడ్లు, తాగునీరు, వీధిలైట్లు తదితర ప్రజా సమస్యలపై డీసీ కమిషనర్‌తో సుదీర్ఘంగా చర్చించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే దళిత వసతుల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని విజ్ఞప్తి తో పాటు వినీత్పత్రాన్ని అందజేశారు.డిప్యూటీ కమిషనర్ స్పందిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందని, అందిన వినతులను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ మర్యాదపూర్వక భేటీతో బాలాపూర్ మండల్‌లో సామాజిక న్యాయం, అభివృద్ధి దిశగా సానుకూల చర్చలు జరగడం స్థానికంగా హర్షం వ్యక్తమైందినీ ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు.

## బాలాజీ ఆలయ భూమిని సర్వే చేయండి

★తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు



జల్‌పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 06):మామిడిపల్లి శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయ భూమిని సమగ్రంగా సర్వే చేయాలని ఆలయ కమిటీ సభ్యులు బాలాపూర్ మండల తాసిల్దార్ ను కోరారు. ఈ మేరకు మంగళవారం శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కళ్ళెం నరేష్ గౌడ్, నాయకులు లాల్ సతీష్ గౌడ్ బాలాపూర్ మండల రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దార్ ఇందిరా దేవిని కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మామిడిపల్లి శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయ భూమి 36.20 ఎకరాలు ఉందని, ఆలయ భూమి కబ్జాకు గురికాకుండా సమగ్రంగా సర్వే చేసి, చుట్టూ హద్దులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. హద్దులు లేని కారణంగా ఆలయ భూమి కబ్జాకు గురయ్యే సూచనలు ఉన్నాయని, ఆలయ భూమిని కాపాడుకోవాల్సిన బాధ్యత తమపై ఉందని అన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఆదిలా జంగయ్య, మంఖల భాస్కర్ తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి మాజీ జడ్పిటిసి రూ. 5వేల ఆర్థిక సహాయం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 06): కడ్తాల్ మండలం పెద్దవేములోనిబావితాండకు చెందిన కొర్ర బీచ్యానాయక్ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ ఇటీవలే మృతిచెందాడు. ఈ మేరకు విషయం తెలుసుకున్న కడ్తాల్ మాజీ జడ్పిటిసి, లంబాడహక్కుల పోరాటసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అధినేత జర్పుల దశరథ్‌నాయక్ మంగళవారం స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి కొర్ర బీచ్యానాయక్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబీకులను పరామర్శించి తన జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మాజీ జడ్పిటిసి దశరథ్‌నాయక్ 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట సర్పంచ్ గోపీనాయక్, మాజీ సర్పంచ్ శ్వేతభూనాథ్, మాజీ ఉపసర్పంచ్ ఘస్య నాయక్, నాయకులు రాములు, శ్రీను, శంకర్, సక్రు, మోహన్, పుల్యా తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

★కడ్తాల్ సి.ఐ గంగాధర్ ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహనాల తనిఖీ

★సరైన పత్రాలు, లైట్లు లేని రెండు ఆటోలను పోలీస్‌స్టేషన్‌కు తరలింపు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 06): రోడ్డు నిబంధనలు ఉల్లంఘించేవారిపై కఠినచర్యలు తప్పవని కడ్తాల్ సి.ఐ గంగాధర్ హెచ్చరించారు. సరైన ధృవపత్రాలు, ఫిట్‌నెస్‌తో పాటు లైసెన్స్ లేకుండ వాహనాలు నడుపడం చట్టరీత్యా నేరమని, వాహనదారులంతా ట్రాఫిక్ నిబంధనలు పాటించి తమతో పాటు ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండ చూడాలని ఆయన పేర్కొన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలోని తలకొండపల్లి చౌరాస్తా వద్ద మంగళవారం సి.ఐ గంగాధర్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించారు. ఈసందర్భంగా సరైన ధృవపత్రాలు, లైట్లు లేకుండ నడుపుతున్న రెండు ఆటోలను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.అనంతరం సి.ఐ మాట్లాడుతూ ట్రాఫిక్ నియమ నిబంధనలను ఉల్లంఘిస్తూ వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని, అటువంటి వాహనాలను జప్తు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ వాహనాల తనిఖీ కార్యక్రమంలో ఎస్.ఐలు వరప్రసాద్, నరసింహారావు, చంద్రశేఖర్‌లతో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏబీవీపీ తెలంగాణ స్టేట్ జాయింట్ సెక్రటరీగా ఆక్యారి మహేష్ ఎన్నిక



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 06):ఈ నెల 3, 4, 5 తేదీలలో శంషాబాద్‌లో ఘనంగా నిర్వహించిన ఏ బీ వీ పీ తెలంగాణ రాష్ట్ర మహాసభలలో ఆక్యారి మహేష్‌ను ఏబీవీపీ తెలంగాణ స్టేట్ జాయింట్ సెక్రటరీగా నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రావుల కృష్ణ అధికారికంగా నియామక పత్రాలు అందజేసి ప్రకటించారు.ఈ సందర్భంగా ఆక్యారి మహేష్ మాట్లాడుతూ..తన ఎన్నికకు సహకరించిన పెద్దలకు, ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర శాఖకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థుల సేవ చేయడానికి లభించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని తెలిపారు.రాష్ట్రంలోని విద్యారంగంలో నెలకొన్న సమస్యలపై పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల పక్షాన నిలబడి పోరాడతానని స్పష్టం చేశారు. ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థలు చేపడుతున్న ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా, అలాగే రాష్ట్ర ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానాలపై భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు చేపడతామని ధీమా వ్యక్తం చేశారు. ఏబీవీపీ ఆలోచనా ధోరణికి అనుగుణంగా విద్యార్థి హితం..జాతీయ హితంనే లక్ష్యంగా పనిచేస్తానని, విద్యార్థుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో ముందుంటానని ఆక్యారి మహేష్ తెలిపారు.ఆక్యారి మహేష్ స్టేట్ జాయింట్ సెక్రటరీగా బాధ్యతలు చేపట్టడంతో ఏబీవీపీ తెలంగాణలో కొత్త ఉత్సాహం నెలకొనగా, విద్యార్థి వర్గాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే కాంగ్రెస్‌కి వ్యతిరేక స్వరమా...? రాజకీయ వర్గాల్లో గుసగుసలు

- ఒక వైపు సన్మానాలు... మరోవైపు నిరసనలు ..
-ఆ అధికారిపై ఆరోపణలు చేస్తున్నవారంతా సచ్చీలులేనా ..?
-బడంగ్‌పేట్‌లో జోరుగా చర్చలు..“ -ఒకే పార్టీ నాయకులే రెండు నాటకాలు. .?
-” కొందరు సన్మానాలు. .మరికొందరు ధర్నాలు. .?
-“ ఇదంతా చేపిస్తున్నది ఎవరు..? ఇంతలా ఆ అధికారిపై ఎందుకు రాదాంతం. .?
- సర్కార్ నిర్ణయం నచ్చితే సన్మానం, నచ్చకపోతే ధర్నాలా. .?







బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31): బడంగ్ పేట్ సర్కిల్లో జిహెచ్ఎంసి డీసీగా(డిప్యూటీ కమిషనర్) నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన అధికారిపై ఆరోపణలే..కాంగ్రెస్ ప్రభుత్వంలోనే కాంగ్రెస్ కి వ్యతిరేక స్వరమా.. అనీ రాజకీయ వర్గాల్లో గుసగుసలు, చర్చలు జరుగుతున్నాయి. ఈ వ్యవహారంలో రాజకీయంగా మరింత కలకలం రేగుతోంది.

గతంలో అవినీతి ఆరోపణలతో ఏసీబీకి పట్టుబడ్డారనే ఆరోపణలున్న త్రిల్లేశ్వర రావును మళ్లీ బడంగ్‌పేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌గా నియమించడం జరిగింది. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైస్సార్ కాలనీ యువత, కాంగ్రెస్ కార్యకర్తలు కొంతమంది బడంగ్‌పేట్ సర్కిల్ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు. లంచాలు మింగి అడ్డంగా దొరికిపోయిన అధికారికి మళ్లీ పదవి ఇవ్వడం అంటే ప్రజల సొమ్మును దోచుకోవడానికి అధికారిక అనుమతి పత్రం ఇచ్చినట్టే” అంటూ నిరసనకారులు మండిపడ్డారు. నిరసన ధర్నా ఎక్కడ జరిగితే ఫలితం వస్తుందన్న దానికంటే, బాధ్యత ఎవరిది.. నిర్ణయం ఎవరిది అన్నదే.. అసలు ప్రశ్నగా మారింది. అధికారిని బదిలీ చేసినవాడు తప్పు చేయలేదా.. నియమక ఉత్తర్వులపై సంతకం చేసిన వారికి జవాబు దారి తనం లేదా.. అంటూ నిరసనకారులు నిలదీస్తున్నారు. ఒక్కడే దోషినా... ఆ అధికారిని బదిలీ చేయాలని నిరసనలు చేస్తున్న వారంతా సత్యారి చంద్రలేనా అని ప్రజలు ప్రశ్నింస్తున్నారు. ఒక అధికారిని మాత్రమే టార్గెట్ చేయడం అంటే ఆ అధికారిపై వ్యక్తిగత కక్షతో ఈ రాదాంతం చేస్తున్నారని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. బడంగ్ పేట్ పై అంతా ప్రేమ ఉంటే, బడంగ్‌పేట్ సర్కిల్ ప్రజల కోసమే అయితే ఆ అధికారిపై ఆరోపణలు, ధర్నాలు చేస్తున్న వారంతా అధికార పార్టీ వారే కదా. .? ప్రభుత్వం. .? మంత్రులతో మాట్లాడి ఆ అధికారిని బదిలీ చేయిస్తే అయిపోయింది కదా. .? ఇంతలా ధర్నాలు, నిరసన లు, సోషల్ మీడియాలో పోస్టింగ్స్ చేయాల్సిన పని ఉండదు కదా అని ప్రజలు, వివిధ పార్టీల నాయకులు పెదవి విరుస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రెండు నాటకాలలో బడంగ్ పేట్ రోడ్లపై ధర్నాలు చేస్తూ ప్రభుత్వానికి సవాల్ విసరడం ఏంటని సొంత పార్టీ నాయకులు పలువురు గుసగుసలు వినబడుతున్నాయి. ఈ అధికారికి కొందరు కాంగ్రెస్ నేతలు సన్మానం చేస్తుండగా అదే సమయంలో మరికొందరు కాంగ్రెస్ కార్యకర్తలే ఈ నియమకం వద్దు అంటూ రోడ్డుమీదికి రావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశాంగా మారింది. అవినీతి ఆరోపణలు ఉన్న అధికారి అంటూ ధర్నాలు, నిరసనలు చేస్తున్న వారి వెనక ఎవరున్నారు. .? ఎందుకు ప్రత్యేకంగా పనిగట్టుకొని ఇలా చేస్తున్నారు. .? ఆ నాయకులకు ఆ అధికారికి మధ్యలో వైరం ఏంటి. .? గతంలో ఆ అధికారి బడంగ్ పేట్ నగర పంచాయితీ ఉన్న సమయంలో కూడా కమిషనర్ గా బాధ్యతలు ఉన్నారు. ఆ సమయంలో ఆ అధికారికి ఆ నాయకులకు వెనక సంఘటనలు జరిగాయా అంటూ ప్రజల్లోను రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది. వ్యక్తిగత విషయాల కోసం మొత్తం వ్యవస్థనే బలి చేయటం సభభం కాదని ప్రజలు వాపోతున్నారు. ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఆ అధికారిని బదిలీ చేస్తారా. .? లేక వ్యక్తిగత విషయాలతో ఈ రాదాంతం అయితే నిరసనలు ఆపేస్తారా. .? లేక అధికారి బదిలీ అయ్యో వరకు ఇలానే నిరసనలు కొనసాగిస్తారా. .? ప్రభుత్వం ఈ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సిందే.

## విద్యార్థులు సావిత్రిభాయిపూలేను ఆదర్శంగా తీసుకోవాలి...

### మండల విద్యాధికారి మనోహర్...



ఫరూఖ్‌నగర్,మేజర్‌న్యూస్( జనవరి 06 ) :నేటి విద్యార్థులు సావిత్రిభాయి పూలేను ఆదర్శంగా తీసుకొవాలని మండల విద్యాధికారి మనోహర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మొగిలిగిద్ద కస్తూరిభా గాంధీ పాఠశాలలో నిర్వహించి సావిత్రిబాయి పూలే జయంతి వారోత్సవాల్లో ముఖ్య అతిధిగా ఎంఈఒ మనోహర్, విద్యావేత్త ఆర్.రాంరెడ్డిలు హజరై మాట్లాడారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో మహిళలు నేటికి వివక్షకు గురవుతున్నారని, విద్యా ద్వారనే వివక్ష దూరం అవుతుందని, తల్లిదండ్రులు పిల్లలను సమాన భావంతోత పెంచాలని, బాల బాలికలు సావిత్రబాయి పూలే జీవిత చరిత్రను ఒంటపట్టించుకొని ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాకారం చేసుకోవాలని కోరారు. అనంతరం జనవిజ్ఞానవేధిక జిల్లా ప్రధాన కార్యదర్శి కురుమయ్య మ్యాజిక్ షో చూపరులను అలరించిది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శేఖర్‌రెడ్డి, కస్తూర్బా గాందీ స్పెషల్ ఆఫీసర్ అరుణ, యూటీఎఫ్ మండల అధ్యక్షురాలు లక్ష్మీదేవమ్మ, ప్రధాన కార్యదర్శి బిజిలి సత్యం, ఉపాధ్యక్షులు అరుణ, సీనియర్‌నాయకులు కృష్ణయ్య, ఎం.నర్సింలు, శివలీల, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడి బలోపేతానికి కృషి చేస్తాం

### - త్వరలో నూతన భవన నిర్మాణం : సర్పంచ్ బొక్క సువర్ణ అంజిరెడ్డి



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 06): అంగన్వాడి బలోపేతానికి కృషి చేస్తామని త్వరలో నూతన భవన నిర్మాణం చేపడతామని సర్పంచ్ బొక్క సువర్ణ అంజిరెడ్డి తెలిపారు. మండలంలోని కొత్తగూడ లో నూతన గ్రామపంచాయతీ పాలకవర్గంతో కలిసి చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..గర్భిణీ స్త్రీలకు, చిన్నారులకు పోషకాహారం సరైన సమయంలో అందించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రానికి తమ వంతు సహకారం అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సాధన మల్లారెడ్డి, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్ సరళ ఆశా వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

## చల్లంపల్లి మీదుగా ఆర్టీసి బస్సులు నడిపేలా చర్యలకు మంత్రికి వినతి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 06): కడ్తాల్ మండలం చల్లంపల్లి గ్రామం మీదుగా ఆర్టీసి బస్సులు నడుపేలా చర్యలు చేపట్టాలని కోరుతూ మంగళవారం టిపిసిసి లీగల్‌సెల్ రాష్ట్ర కన్వీనర్, న్యాయవాది గణేష్‌గౌడ్ రాష్ట్ర రోడ్డురవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా చల్లంపల్లి గ్రామం మీదుగా ఆర్టీసి బస్సు సౌకర్యం లేకపోవడంతో సమీప గ్రామాల ప్రజలతో పాటు తమ గ్రామ విద్యార్థులు, వృద్ధులు, మహిళలు ప్రైవేటు వాహనాలలో ప్రమాదకర ప్రయాణాలు సాగిస్తూ ఇబ్బందులకు గురవుతున్నట్లు మంత్రికి వివరించినట్లు చెప్పారు. తన వినతిపై మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ సానుకూలంగా స్పందించి చల్లంపల్లి మీదుగా ఆర్టీసి బస్సులు నడిపేలా సంబంధిత అధికారులకు ఆదేశించనున్నట్లు హామి ఇవ్వడం జరిగిందని గణేష్‌గౌడ్ పేర్కన్నారు. మంత్రికి వినతిపత్రం అందజేసినవారిలో తనతో పాటు కాంగ్రెస్ ఎస్సీ సెల్ కడ్తాల్ మండల అధ్యక్షులు పోతుగంటి అశోక్, మాజీ సర్పంచ్ నాయిని నరేందర్, ఉప సర్పంచ్ కిరణ్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రవీణ్‌రెడ్డి, చల్లంపల్లి కాంగ్రెస్ గ్రామకమిటి అధ్యక్షులు తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నట్లు గణేష్‌గౌడ్ వివరించారు.

## బాధితురాలి వైద్యఖర్చులకు ఆర్కపల్లి సర్పంచ్ ఆర్థిక సహాయం

★పాలకవర్గసభ్యులతో కలిసి బాధితురాలిని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్ కల్లు భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 06): మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామానికి చెందిన ఏర్పుల మైసయ్య సతీమణి యాదమ్మ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ వైద్యానికి ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నది. ఈమేరకు 6వ వార్డుసభ్యురాలు సత రాధమ్మప్రశాంత్ ద్వారా తెలుసుకున్న గ్రామ సర్పంచ్ కల్లు భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి మంగళవారం ఉపసర్పంచ్, వార్డుసభ్యులు, స్థానికులతో కలిసి బాధితురాలు ఏర్పుల యాదమ్మను పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.బాధితురాలిని పరామర్శించినవారిలో సర్పంచ్‌తో పాటు ఉపసర్పంచ్ తోలు రవీందర్, నాయకులు మొగిల్ల వెంకటయ్య, కె. కృష్ణయ్య, ఎ.జంగయ్య తదితరులు ఉన్నారు.

## పాడిపశువులలో గర్భకోశవ్యాధి నివారణకు ఉచితవైద్య శిబిరం

★నల్లవారిపల్లి, సంద్రాల్లగడ్డతాండలో పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధకశాఖల సంయుక్త ఆధ్వర్యంలో శిబిరం ఏర్పాటు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 06): మాడ్గుల మండలం నల్లవారిపల్లి, సంద్రాల్లగడ్డతాండ గ్రామపంచాయతిలలో మంగళవారం తెలంగాణ పశుగణాభివృద్ధి, రాష్ట్ర పశుసంవర్ధకశాఖల సంయుక్త ఆధ్వర్యంలో పాడిపశువుల గర్భకోశ వ్యాధి నివారణకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించినట్లు మండల పశువైద్యులు డాక్టర్ శంకర్‌యాదవ్ తెలిపారు. ఆయా గ్రామపంచాయతిలలో నిర్వహించిన శిబిరాలను సర్పంచ్‌లు ఎలగొండ్ల జగన్, సభావత్ జైపాల్‌నాయక్‌లు ప్రారంభించడం జరిగిందన్నారు. ఈసందర్భంగా పాడిపశువుల్లో ఎదురయ్యే గర్భకోశ వ్యాధికి సంబంధించిన పరీక్షలు నిర్వహించి పాడిరైతులకు పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నల్లవారిపల్లి ఉపసర్పంచ్ మైబు, పశు గణాభివృద్ధి సంస్థ డాక్టర్ శ్రీకర్‌రెడ్డి, ఇర్విన్ పశువైద్యశాల జెవి రాజారాములు, మాడ్గుల జెవిఓ శివప్రసాద్, గోపాలమిత్ర సూపర్‌వైజర్ లక్ష్మయ్య, గోపాల మిత్రులు సొప్పరి రమేష్‌ముదిరాజ్, అంజయ్య, యాదయ్య, వెంకటయ్య, ఆయా గ్రామపంచాయతిల రైతులు వంశీ, శ్రీను, జంగయ్య, మల్లయ్య, మహేష్ పాల్గొన్నారు.